నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శనివారం 19 జులై 2025
పేజీలు 8





# ప్రజలు మెచ్చేలా సుపరిపాలన





- ఏడాది పాలనలో ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట
- అర్హులందరికి ప్రభుత్వ పథకాలు, పేదల సొంతింటి కల సాకారం
- జిల్లా ప్రగతికి కృషి, ఒంగోలు అభివృద్ధికి బాటలు
- ఏడాది కూటమి పాలనపై అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి
- 11, 13 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు'
- ఇంటింటికి పర్యటించిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శుక్రవారం నగరంలోని 11, 13వ డివిజన్లలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ఇంటింటికి పర్యటించారు. ఏడాది పాలనలపై ముద్రించిన కరపత్రాలను నగర ప్రజలకు అందజేసి పాలన గురించి వివరించారు. అనంతరం మీడియాతో ఇరువురు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ఏడాది పాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారథ్యంలో పేదల అభ్యున్నతి, సంక్షేమానికి పెద్ద పీట వేసేలా ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అర్హులకు అందుతున్నాయి. అన్నీ వర్గాల ప్రజలు ఏడాది పాలనపై ఎంతో ఆనందంగా, సంతృప్తిగా ఉన్నారు. రానున్న నాలుగేళ్లు ఇంకా మెరుగైన పాలన అందించనున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి అన్నీ విధాలుగా కృషి చేస్తున్నట్లు ఎంపి మాగుంట తెలిపారు. ఒంగోలు నియోజకవర్గం ఇంకా అభివృద్ధి పదంలో నడిపించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ తెలియజేశారు. ఈ పర్యటనలో పార్టీ నాయకులు మంత్రి శ్రీను, ఘనశ్యాం, కండె శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# వర్షాకాల సమావేశాలకు ముందస్తు ప్రణాళికలు

సూర్యప్రతినిధి, బాపట్ల



ఈనెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉండవల్లిలోని సీఎం నివాసంలో చంద్రబాబు అధ్యక్షతన జరిగిన తెదేపా పార్లమెంటరీ భేటీలో బాపట్ల ఎంపి, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించే వ్యూహంపై సీఎం దిశానిర్దేశం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. తొమ్మిది ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చ సాగింది. రద్దీ ప్రాంతాల నిర్వహణ, మహిళా నేతలపై అసభ్య ప్రచారంపై మాట్లాడారని ఏరోస్పేస్ ఇండస్ట్రీ, స్పేస్ సిటీ, పోలవరం-బనకచర్ల, హంద్రీనీవాపై, రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీపై చర్చించారు. అమరావతి అభివృద్ధికి చర్యలు, మామిడి రైతులపై పార్లమెంటులో లేవనెత్తడం తదితర అంశాలపై సీఎం చర్చించారు.

## ప్రయాణీకులకు మెరుగైన ఆర్టీసీ సేవలు

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభం

ఒంగోలు ఆర్టీసీ డిపోలో నూతన బస్సును నడిపి ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

3 లో...






నన్నెవరూ బెదిరించలేదు...

# భయపెట్టలేదు

- పాడైన పొగాకును ఎరువుగా కింద తొక్కించాను
- ఇప్పటికైనా సాక్షి అసత్య కథనాలు మానుకోవాలి
- బర్లీ రైతులను ఎమ్మెల్యే ఏలూరి పరామర్శ పాపమా..
- రైతులకు అందుబాటులో పొగాకు కొనుగోలు కేంద్రాలు
- బర్లీ ఉత్పత్తులను అమ్ముకునేందుకు సీఎం యాప్‌లో నమోదు చేశా
- రూ.40 లక్షల పంట ఉత్పత్తులను నేలపాలు చేసుకుంటానా!
- విలేకరుల సమావేశంలో బర్లీ రైతు గుదిబండి సుబ్బారెడ్డి

పర్చూరు, మేజర్‌న్యూస్: నన్నెవరు బెదిరించలేదు భయపెట్టలేదు.. సాక్షి తప్పుడు కథనాలతో రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తూ రైతులపై పరోక్షంగా భయపెడుతూ భయాందోళనకు గురిచేస్తుందని బర్లీ రైతు గుదిబండి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సాక్షి తప్పుడు కథనాలపై ఆయన విలేకరుల సమావేశంలో మండి పడ్డారు. పొగాకును తొక్కించానని సాక్షి కథనంతో కలత చెంది ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తనకు ఫోన్ చేసి పరామర్శించారని, ఆ సమయంలో పాడైన పనికిరాని పొగాకును తన పొలానికి ఎరువుగా మార్చేందుకు తొక్కించానని ఎమ్మెల్యేకు చెప్పినట్లు వివరించారు. ఎమ్మెల్యే ఏలూరి

మిగతా 6లో




# విద్యార్థి మహితను అభినందించిన కలెక్టర్, ఎమ్మెల్యే




చీరాల, మేజర్‌న్యూస్: నల్లజాతి సూర్యుడు.. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షతపై పోరాడిన యోధుడు విల్సన్ మండేలా జయంతిని పురస్కరించుకొని చీరాల పట్టణానికి చెందిన అన్న మహిత ఓ వినూత్న కార్యక్రమం చేపట్టింది. పెన్సిల్ లిడ్స్ పై నెల్సన్ మండేలా జీవిత చరిత్రను రాసి అందరినీ ఆకట్టుకుంది. ఇక విద్యార్థి అన్నం మహిత ప్రతిభను జిల్లా కలెక్టర్ వెంకట మురళితో పాటు, ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమెకు ఇరువురు కలిసి 25వేల నగదు బహుమానం కూడా అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని కళారూపాలు రూపొందించాలని ప్రభుత్వపరంగా తోడు ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. పెన్సిల్ లెడ్ పై ప్రముఖుల జీవిత చరిత్రలు రాయడం నిజంగా విద్యార్థినిని ప్రతి ఒక్కరు కచ్చితంగా అభినదించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. ప్రతి వ్యక్తిలోనూ ఏదో ఒక ప్రత్యేకత దాగి ఉంటుంది.. ఆ ప్రత్యేకతను గుర్తించి కాస్తంత ఆలోచనకు సానబెడితే వారిలో దాగి వున్న ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పవచ్చని చెప్పారు.



## సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఉద్యోగం అందరూ చేస్తారు చేసిన ఉద్యోగాన్ని అంకితభావంతో పనిచేసే వారు అరుదుగా ఉంటారు.అలా అరుదైన కోవకు చెందినవారు పలువురు ఉన్నారని జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ అన్నారు. పెదపులివర్రు గ్రామ సచివాలయంలో పనిచేసి గ్రామ ప్రజల, అధికారుల మన్ననలను పొందిన ఇద్దరికీ సన్మానం ఏపీ సి పి ఎస్ సి ఏ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.జిల్లా కార్యదర్శి పోతర్లంక వెంకట శివరామకృష్ణ ఆధ్వర్యంలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా పనిచేసి సాధారణ బదిలీల్లో కొల్లూరు మండలం దోనేపూడి గ్రామానికి బదిలీ అయిన చింత శివరామకృష్ణ,కల్పన దంపతులకు,డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేసి, రేపల్లె మండలం చాట్రగడ్డ కు బదిలీ అయిన ఉప్పాల పూర్ణచంద్రరావులను, ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నీలా ఉషారాణి రమేష్ మరియు గ్రామస్తులు కొనకాల శ్రీనివాసరావు,నాదెండ్ల రాజన్ బాబు,పరుచూరి సురేష్ బాబు,సుంకర రామచంద్రరావు, గరికపాటి నాంచారయ్య,కర్రీ రామకోటేశ్వరరావుల సమక్షంలో సత్కరించడం జరిగినది.

## పోలీస్ అధికారులను మాఫియా డాన్‌లతో పోల్చిన జగన్‌ను అరెస్టు చేయాలి: వేల్పూరి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పోలీసు అధికారులను మాపియా డాన్ లతో పోల్చిన,మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జగన్ మోహన్ రెడ్డి ని అరెస్ట్ చెయ్యాలని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్ర బాబు నాయుడు కు బహిరంగ లేఖ వ్రా శారు.శుక్రవారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ గా పేరొందిన పులివెందుల శాసనసభ్యుడు జగన్ రాష్ట్రంలో ఉన్న లక్ష మంది పోలీసులను ప్రతి రోజు కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం,పోలీసు అధికారులను క్రిమినల్ గ్యాంగ్ లని, పోలీసు అధికారులు డబ్బులు వసూలు చేసి,శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులకు లంచాలు రూపంలో ఇస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నాడన్నారు.అటువంటి వారిని ఏడు సముద్రాల అవతల ఉన్న బట్టలు విప్పి కొట్టడం చేస్తానని మీడియా ప్రతినిధుల సాక్షిగా బెదిరింపులకు పాల్పడుతున్నారని శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంఘ విద్రోహ శక్తి గా ఉన్న జగన్‌ను వెంటనే అరెస్ట్ చేసి శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు వ్రాసిన లేఖలో డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలోని పెదపులివర్రు ఎస్ ఎస్ ఫీడర్ పరిధిలో శనివారం వ్యవసాయ అవసరాల కొరకు వినియోగించే విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని భట్టిప్రోలు సబ్ స్టేషన్ ఏఈ ఎం శాంత కుమారి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ లైన్ల మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పెదపాలెం పెద పులివర్రు,గుత్తా వారి పాలెం,జిలుగు వారి పాలెం,అక్కివారిపాలెం, గొరిగపూడి,ఓలేరు,కన్నెగంటి వారి పాలెం,తూర్పు పాలెం,వెంకట్ రాజు నగర్ గ్రామాల వ్యవసాయ పంపు సేట్లకు వినియోగించే విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు.ఈ అసౌకర్యాన్ని రైతులు, తెలుసుకొని సహకరించవలసిందిగా ఆమె కోరారు.గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్ యధావిధిగా కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం అనారోగ్యాలకు కారణం



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ ఎక్కువ వాడడం వల్ల ఆరోగ్యాలు దెబ్బతింటాయని ఏబీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ తెలిపారు.స్థానిక ఎ బి ర్ కళాశాల నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర లోని భాగంగా ప్లాస్టిక్ వాడకం నిషేధం పై సెమినార్ నిర్వహించి నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి చంద్ర మాట్లాడుతూ ప్లాస్టిక్ ఎక్కువ వాడడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచించారు ప్లాస్టిక్ బదులు గోని సంచులను వాడడం పర్యావరణాన్ని పరిరక్షించడం అన్నారు. ఈ కార్వయక్రమంలో ఎన్ కోటేశ్వరరావు,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. మందపాటి దాసు, డాక్టర్ ఎం.బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలం, తాళ్ళపల్లె గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి తండ్రి గారైన మార్తాల సుబ్బారెడ్డి (78) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున స్వర్గస్థులయ్యారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతికకా యానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.. వారితో పాటు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపాల్ రెడ్డి, రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, బిజ్జం రవీంద్రా రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు, మండలం నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## ఔషధ మొక్కలతో ఆరోగ్య భద్రత




అద్దంకి, మేజర్‌న్యూస్: ఔషధ మొక్కలతో ఆరోగ్యానికి భద్రత ఏర్పడు తుందని మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీనివాస రావు అన్నారు. మండలంలోని తిమ్మాయ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఐఈఈఆర్‌డి స్వచ్ఛంద సేవా సంస్థ నేషనల్ మెడిసినల్ ప్లాంట్ బోర్డు సహకారంతో 2025- 26 సంవత్సరానికి గాను ఔషధ మొక్కల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ 2 ఎ. శ్రీనివాసరావు లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మన పూర్వీకులు ఆరోగ్యాన్ని భద్రంగా ఉంచేందుకు ప్రకృతి సిద్ధమైన ఔషధ మొక్కలను నిత్య జీవితంలో భాగంగా చేసుకున్నారనీ, ఈరోజు మనం నాటుతున్న మొక్కలు రేపటి తరానికి ఆయురారోగ్యాన్ని అందించగలవన్నారు. పాఠశాల ఆవరణలో 30 వేర్వేరు రకాల ఔషధ మొక్కలు నాటారు. ఇందులో తులసి, అశ్వగంధ, బ్రాహ్మి, అలో వెరా, శతావరి, కాలమేఘ, మందార, ఎర్రచం దనం, శ్రీగంధం, విటమిన్స్, వామ్మకు అల్లం, ఉసిరి, పిప్పింట, రణపాల మొదలైన మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు పి గంగాధర్ , సి ఆర్ పి. రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఐఈఈఆర్‌డి సంస్థ అధ్యక్షులు బత్తుల కిరణ్ చంద్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న నిరసన



రేపల్లె, మేజర్‌న్యూస్: మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ ఆరోపించారు. శుక్రవారం ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలో అర్ధనగ్నంగా కళ్ళకి నల్ల రిబ్బన్లుతో పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పెరిగిన ధరల్లో భాగంగా వేతనాలు పెంచవలసిన నైతిక బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది,సానుకూలంగా ఉన్నామంటూ ప్రకటనలు ఇస్తున్నారు కానీ స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ (వాటర్, పార్కు,వెహికల్ డిపో మెకానికులు,స్ట్రీట్ లైటింగ్,టౌన్ ప్లానింగ్,కంప్యూటర్ ఆపరేటర్స్)కార్మికులకి సీల్డ్,సెమీ స్కిల్డ్ జిఓ నెంబర్ 36 వేతనాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలీ, ఇంజనీరింగ్ వర్కర్స్ సంక్షేమపథకాలు వర్తింపచేయాలిని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం అమలుచేయాలి అన్నారు. సమస్యలు పరిష్కారం కోసం పోరాటం ఉదృతం చేస్తూ నిరసనలు తెలుపుతామని అన్నారు.ఈ నిరసన. కార్యక్రమంలో రేపల్లె కార్యదర్శి ఎన్.రవిబాబు, కోశాధికారి కే. రాఘవేంద్రరావు,రేపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రవి,శ్రీను, సుబ్బారావు,సుధాకర్, వాసు పాల్గొన్నారు.



## టిడిపి నేత సురేష్ తల్లి శాంతమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్ణమిట్ట లో శుక్రవారం టిడిపి నేత కొండ్రగుంట. సురేష్ తల్లి శాంతమ్మకు ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్ ఘన నివాళులర్పించారు. సురేష్ తల్లి శాంతమ్మ (75) శుక్రవారం ఉదయం మృతి చెందారు. మండలంలోని పేర్ణమిట్ట లో గల సురేష్ గృహమునందు వారి తల్లి శాంతమ్మ మృతదేహాన్ని ఎమ్మెల్యే విజయ్ కుమార్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని. హరిబాబు, 40వ డివిజన్ కార్పొరేటర్ తెళ్ళ చంద్రశేఖర్, టిడిపి నాయకులు ఈదర విష్ణువర్ధన్, ప్రత్తిపాటి శ్రీనివాసరావు, పి. వెంకటేశ్వరరావు, చిట్టం శెట్టి శ్రీనివాసరావు, శీలం రామారావు, తెళ్ళ చిన్న, తన్నీరు వెంకట్రావు, పాటిబండ్ల రాము తదితరులు శాంతమ్మకు ఘన నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## కాశిరెడ్డి కాలనీలో పర్యటించిన కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి



కనిగిరి ,మేజర్ న్యూస్ :ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న జీరో పోవెర్టీ-పి 4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) లో భాగంగా శుక్రవారం కాసిరెడ్డి కాలనీలో మునిసిపల్ కమీషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి పర్యటించారు. జీరో పోవెర్టీ-పి 4 సర్వేలోభాగంగా నా బంగారు కుటుంబం సభ్యురాలైన వేటగిరి అంకమ్మని కలిసి వారి కుటుంబ స్థితి గతులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి అంకమ్మని ఆర్థికంగా వారి కాళ్ళ పై వారు నిలదొక్కుకుని అభివృద్ధి చెందేందుకు ఏమి చేస్తే బాగుంటుందో చర్చించారు. నెల రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు, వారానికి సరిపడా కూరగాయలు అందించి ప్రతీ శనివారం వచ్చి ఇదే విధమైన సహాయాన్ని అందిస్తానని హామీ ఇవ్వడం జరిగినది.సచివాలయ సిబ్బంది ఆమె కుటుంబానికి కావాల్సిన ఆరోగ్య శ్రీ,,రేషన్ కార్డు మరియు ఎమోషనల్ సపోర్ట్ ఇవ్వమని సూచించారు.అంతే కాకుండా నా బంగారు కుటుంబ సభ్యులని ఆసుపత్రి తీసుకొని వెళ్లి వైద్య పరీక్షలు చేయించి మందులు అవసరమైన ఈ ఖర్చులను తాను భరిస్తానని సచివాలయ సిబ్బందికి కమీషనర్ తెలిపారు.

# బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన కృష్ణా జిల్లా, మచిలీపట్నం, **M/s. NSP** (నవ్య సాయి ప్రాజెక్టు) ప్రైవేట్ లిమిటెడ్ తరుపున మేనేజింగ్ డైరక్టర్ అయిన శ్రీ సానా వెంకటరెడ్డి గారి కుమారుడు **సానా నారాయణరెడ్డి** గారు ప్రకాశం జిల్లా, తర్లుపాడు మండలం, కాలుజువ్వలపాడు గ్రామ పంచాయితీలోని **సర్వే నెం: 220, 220-E, 221, 222, 222 - C 223, 234, 234-B, 237, 237-D, 238-1, 239-1, 239-1G, 240-B, 240, 241-J, 116-1Aరు**. దాఖలా **య:191.15ట్లు** భూమిని సదరు క్రింద తెలిపిన 1-5 భూ యజమానుల నుండి కొనదలచి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, సదరు షెడ్యూలు 1-5వ అయిటంల దాఖలా ఆస్తులను, సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాదముగా, అనుభవించుచూ, మా క్లయింటుకు, విక్రయించుటకు ఖరారు పడి వారి నుండి క్రయ అడ్వాన్సు, క్రయ ప్రతిఫలమును తీసుకొని ఉండిరనియూ, ప్రస్తుతము మా క్లయింటు సదరు వారలకు బ్యాలన్స్ క్రయ ప్రతి ఫలమును చెల్లించి రిజిష్టరు విక్రయ దస్తావేజులు పొందుటకు సిద్ధముగా వుండి యున్నారనియూ, సదరు క్రయములను గురించి ఎవరైనా తనఖా, విక్రయ ఎగ్రిమెంటు, దీర్ఘకాలపు లీజు, జప్తు ఇంజక్షన్, మనోవర్తి, జాయింట్ మనోవర్తి, జాయింటు బాగాలబ్ద తగాయిదాలు, వగైరా ఎటువంటి క్లయిములునన్నూ, సదరు ఆక్షేపణలను, క్లయిములను ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 7 రోజుల లోపుగా వ్రాతపూర్వకంగా రిజిష్టరు పోస్టు తిరుగు రశీదు ద్వారా మాకు తెలియపరచవలెను దరిమిలా వచ్చే క్లయిములు మా క్లయింటును బైండు చేయజాలవనియూ అందరికిని తెలియజేయడమైనది.

<u>దిగువ షెడ్యూల్ దాఖలాస్థిని :-</u>

**1వ వారి నుండి:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అమీర్పేట్, గణేష్ కాంప్లెక్స్, స్వర్ణ జయంతి కాంప్లెక్స్ ఎదురుగా, డోర్ నెం: 8-3-214/2/C గ్రామ కాపురస్తులైన (స్టోన్ ఎక్స్పోర్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరుపున మేనేజింగ్ డైరక్టర్ అయిన) **శ్రీ రావిక్రింది కోటేశ్వరరావు** గారు 1) మేకల వెంకటరెడ్డి గారి వలన విక్రయం పొంది పొదిలి యస్.ఆర్.ఓ.లో **ద.నెం.4810/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 2) బొజ్జా చినసుబ్బయ్య గారి వలన విక్రయం పొంది పొదిలి యస్.ఆర్.ఓ.లో **ద. నెం. 4811/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 3) పుచ్చకాయల బాల గురవయ్య గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో ద.నెం.4812/2019.రుగా రిజిస్ట్రార్ పొంది,4) తాడి వెంకట కొండయ్య గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద. నెం. 4813/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 5) బొజ్జ పెద్ద సుబ్బయ్య గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద. నెం. 4814/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 6) తాడి కొండారెడ్డి గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.4815/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 7) మేకల చిన్న రామిరెడ్డి గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.4816/ 2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 8) మేకల సరోజమ్మ గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.4822/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 9) సానికొమ్ము తిరుపతిరెడ్డి గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.5122/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 10) మద్దిబోయిన ఆవులయ్య గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.5123/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 11) అన్నపురెడ్డి చిన్నకృష్ణారెడ్డి గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద. నెం.5124/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 12) అన్నపురెడ్డి చెన్నకేశయ్య ఉరఫ్ చెన్నకేశవరెడ్డి గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.5125/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 13) తాడి వెంకట కొండయ్య ఉరఫ్ తాడికొండారెడ్డి గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.5137/2019.రు** గా రిజిస్ట్రార్ పొంది, 14) మద్దిబోయిన శ్రీను గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద. నెం. 5138/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 15) అన్నపురెడ్డి చిన్నరామిరెడ్డి గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.5139/2019.రు**గా రిజిస్ట్రార్ పొంది, 16) మేకల లక్ష్మమ్మ గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం. 810/2020.రు** గా రిజిస్ట్రార్ పొంది, 17) నాలి బాలయ్య గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.811/2020.రు** గా రిజిస్ట్రార్ పొంది, 18) తాడి కొండమ్మ గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద. నెం. 812/ 2020.రు**గా రిజిస్ట్రార్ పొంది, 19) మేకల శివారెడ్డి గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.813/2020.రు**గా రిజిస్ట్రార్ పొంది, 20) నాలి కొండయ్య గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం. 814/2020.రు**గా రిజిస్ట్రార్ పొంది, 21) పిన్నెబోయిన వెంకటేశ్వర్లు గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం. 815/2020.రు** గా రిజిస్ట్రార్ పొంది, 22) తెలగనేని తిరుపతయ్య గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం. 816/2020.రు** గా రిజిస్ట్రార్ పొంది, 23) తాడి గాలిరెడ్డి గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం. 837/2020.రు** గా రిజిస్ట్రార్ పొంది, 24) మేకల ఓబులయ్య గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.2715/2020.రు** గా రిజిస్ట్రార్ పొంది, 25) అన్నపురెడ్డి లక్ష్మీదేవి గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.2716/2020.రు** గా రిజిస్ట్రార్ పొంది, 26) తాడి కొండారెడ్డి గారి వలన విక్రయం పొంది పొదిలి యస్.ఆర్.ఓ.లో **ద. నెం. 2717/ 2020.రు**గా రిజిస్ట్రార్ పొంది, 27) మేకల వెంకట సుబ్బారెడ్డి గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో ద.నెం.2718/2020.రు గా రిజిస్ట్రార్ పొంది, 28) బైరెడ్డి వెంకట లక్ష్మమ్మ గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.88/2021.రు** గా రిజిస్ట్రార్ పొంది, 29) తాడి కొండమ్మ గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం. 2977/2021.రు** గా రిజిస్ట్రార్ పొంది, 30) తాడి కొండమ్మ గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.2978/2021.రు** గా రిజిస్ట్రార్ పొంది, 31) పెరుమాళ్ళ మోహన్ రావు గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద. నెం. 2979/2021.రు** గా రిజిస్ట్రార్ పొంది, 32) మేకల సరోజమ్మ గారి వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం. 9348/2024.రు** గా రిజిస్ట్రార్ పొంది, 33) కుందురు కృష్ణమోహన్ రెడ్డి గారి వలన విక్రయం పొంది **మార్కాపురం** యస్.ఆర్.ఓ.లో **ద.నెం. 9657/ 2024.రు**గా రిజిష్టరు పొంది క్రయ దస్తావేజు రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దరిమిలా వారి పేరిట పొందినట్టినీ, ఆస్థినీ,

<u>2వ వారి నుండి:</u> ప్రకాశం జిల్లా, మార్కాపూర్, వైట్ హౌస్, జవహర్నగర్, డోర్ నెం: 10-90-A, కాపురస్తులు బొబ్బా ఉదయ భాస్కర్‌రెడ్డి గారి భార్య **పంబి విజయలక్ష్మి** గారు STONE EXPORTERS (INDIA) PRIVATE LIMITED అను కంపెనీ వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.863/2022.రు** గా రిజిస్ట్రార్ పొందిన రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దరిమిలా వారి పేరిట పొందినట్టినీ. ఆస్థినీ,

<u>3వ వారి నుండి:</u> ప్రకాశం జిల్లా, మార్కాపూర్ టౌన్, వైట్ హౌస్, జవహర్ నగర్ కాలనీ, డోర్ నెం:10 - 90, కాపురస్తులు బొబ్బా ఉదయ భాస్కర్ రెడ్డి గారి కుమార్తె **బొబ్బా శేషశ్రీ రెడ్డి** గారు STONE EXPORTERS (INDIA) PRIVATE LIMITED అను కంపెనీ వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.864/2022.రు**గా రిజిస్ట్రార్ పొందిన రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దరిమిలా వారి పేరిట పొందినట్టినీ. ఆస్థినీ,

<u>4వ వారి నుండి:</u> ప్రకాశం జిల్లా, మార్కాపూర్ టౌన్, వైట్ హౌస్, జవహర్‌నగర్ కాలనీ, డోర్ నెం: 10-90, కాపురస్తులు బొబ్బా తిరుపతిరెడ్డి గారి కుమారుడు **బొబ్బా ఉదయభాస్కరరెడ్డి** గారు STONE EXPORTERS (INDIA) PRIVATE LIMITED అను కంపెనీ వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.865/2022.రు**గా రిజిస్ట్రార్ పొందిన రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దరిమిలా వారి పేరిట పొందినట్టినీ. ఆస్థినీ,

<u>5వ వారి నుండి:</u> తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కొండాపూర్, బ్లాక్-C, శ్రీరామ్‌నగర్, ఈస్ట్ బ్లాక్, వీసెల్ల, విల్లా నెం:73, రావిక్రింది రామసుబ్బారావు గారి కుమారుడు **రావిక్రింది కోటేశ్వరరావు** గారు 1). కుచిమంచి కిరణ్ కుమార్, 2). ఆశీర్వాదం గంధం, 3). రామచంద్రన్ మంజేరి, 4). విమల జయ దీపిక మైనంపాటి, 5). తనుశ్రీ పొన్నేకంటి, 6). పి.ఎస్.కే.ఎస్.ఎస్. శిరీషా గార్లు ఉమ్మడిగా STONE EXPORTERS (INDIA) PRIVATE LIMITED అను కంపెనీ వలన విక్రయం పొంది **పొదిలి** యస్.ఆర్.ఓ.లో **ద.నెం.3219/2020.రు** గా రిజిస్ట్రార్ పొందిన ఆస్థినీ, వారి (**రావిక్రింది కోటేశ్వరరావు**) పేరిట విక్రయ ఖరారు అగ్రిమెంటు పొందిన రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడినట్టినీ, ఆస్థినీ,

<u>షెడ్యూల్ 1వ అయిటం:-</u> ప్రకాశం జిల్లా, తర్లుపాడు మండలం, కాలుజువ్వలపాడు గ్రామంలోని **సర్వే నెం:220రు** దాఖలా **య.12.58ట్లు, సర్వే నెం: 220Eరు** దాఖలా య.0.18ట్లు, **సర్వే నెం: 221రు** దాఖలా **య.5.92ట్లు, సర్వే నెం: 222రు** దాఖలా **య. 11.30ట్లు, సర్వే నెం: 222Cరు** దాఖలా **య.0.40ట్లు, సర్వే నెం: 223రు** దాఖలా **య.7.52ట్లు, సర్వే నెం: 234రు** దాఖలా **య.11.71ట్లు, సర్వే నెం: 234Bరు** దాఖలా **య.0.19ట్లు, సర్వే నెం: 237రు** దాఖలా **య.14.32ట్లు, సర్వే నెం: 237Dరు** దాఖలా **య.1.00ట్లు, సర్వే నెం: 238-1రు** దాఖలా **య.1.20ట్లు, సర్వే నెం: 239-1రు** దాఖలా **య.1.88ట్లు, సర్వే నెం: 239-1Gరు** దాఖలా **య.1.22ట్లు, సర్వే నెం: 240రు** దాఖలా **య. 23.07ట్లు, సర్వే నెం: 240Bరు** దాఖలా **య.0.18ట్లు, సర్వే నెం: 241రు** దాఖలా **య.15.45ట్లు, సర్వే నెం: 241Jరు** దాఖలా **య.1.34ట్లు,** వెరశి **య. 109.46ట్లు,** స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు. **తూర్పు:-** అన్నపురెడ్డి చిన్నరామి రెడ్డి, వగైరాల భూమి, **దక్షిణం:-** కూనపులి శ్రీకాంత్ వర్మ, వగైరాల భూమి, **పడమర:-** బండ్లదారి, **ఉత్తరం:** కుచిమంచి కిరణ్ కుమార్, వగైరాల భూమి, ఈ హద్దుల మధ్య గల య. 109.46 సెంట్లు (నూట తొమ్మిది యకరాల నలభై ఆరు సెంట్లు) మెట్టభూమి.

<u>2వ అయిటం:-</u> ప్రకాశం జిల్లా, తర్లుపాడు మండలం, కాలుజువ్వలపాడు గ్రామంలోని **సర్వే నెం: 239/1రు** దాఖలా **య.4.11ట్లు** స్థిరాస్తి శేరీ మెట్ట భూమికి హద్దులు **తూర్పు:-** గంధం ఆశీర్వాదం వగైరాల భూమి, **దక్షిణం:-** బొబ్బా ఉదయ భాస్కర్‌రెడ్డి గారి భూమి, **పడమర:-** బొబ్బా ఉదయ భాస్కర్ రెడ్డి గారి భూమి, **ఉత్తరం:** పొన్నెకంటి తనుశ్రీ వగైరాల భూమి, ఈ హద్దుల మధ్య గల **య.4.11** సెంట్లు (నాలుగు యకరాల పదకొండు సెంట్లు) మెట్టభూమి.

<u>3వ అయిటం:-</u> ప్రకాశం జిల్లా, తర్లుపాడు మండలం, కాలుజువ్వలపాడు గ్రామంలోని **సర్వే నెం: 237రు** దాఖలా **య.16.43ట్లు,** స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు. **తూర్పు:-** సర్వే నెం:221, 222, 223రులో దాఖలా భూమి, **దక్షిణం:-** సర్వే నెం: 234, 236రులో దాఖలా భూమి, **పడమర:-** సర్వే నెం:238/2, 238/3, 238/4రులో దాఖలా భూమి, **ఉత్తరం:** సర్వే నెం: 237రులో దాఖలా భూమి, ఈ హద్దుల మధ్య గల **య. 16.43సెంట్లు** (పదహారు యకరాల నలభై మూడు సెంట్లు) మెట్టభూమి.

<u>4వ అయిటం:-</u> ప్రకాశం జిల్లా, తర్లుపాడు మండలం, కాలుజువ్వలపాడు గ్రామంలోని **సర్వే నెం:116/1Aరు** దాఖలా **య.10.00ట్లు** స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు. **తూర్పు:-** పంబి విజయలక్ష్మీ గారి భూమి, **దక్షిణం:-** నా తాలూక మిగతా భూమి, **పడమర:-** బండ్లదారి, **ఉత్తరం:-** కుచిమంచి కిరణ్ కుమార్ గారి భూమి, ఈ హద్దుల మధ్య గల **య. 10.00 సెంట్లు** (పది యకరములు) మెట్టభూమి.

<u>5వ అయిటం:-</u> ప్రకాశం జిల్లా, తర్లుపాడు మండలం, కాలుజువ్వలపాడు గ్రామంలోని **సర్వే నెం: 238/1రు** దాఖలా **య.4.30ట్లు,** గ్రామ **సర్వే నెం: 239/1రు** దాఖలా **య.23.39ట్లు,** గ్రామ **సర్వే నెం: 241రు** దాఖలా **య.23.46ట్లు,** వెరశి **య.51.15ట్లు,** స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు. **తూర్పు:- సర్వే నెం: 242రు, సర్వే నెం: 240రు** దాఖలా భూమి, **దక్షిణం:- సర్వే నెం: 240రు, సర్వే నెం: 237రు** దాఖలా భూమి, **పడమర:- సర్వే నెం: 116రు, సర్వే నెం: 117రు, సర్వే నెం: 236రు** దాఖలా భూమి, **ఉత్తరం:** కొండ, ఈ హద్దుల మధ్య గల **య.51.15సెంట్లు** (యాభై ఒక్క యకరాల పదిహేను సెంట్లు) మెట్టభూమి.

1 నుండి 5 వరకు గల అయిటంలు వెరశి **య:191.15సెంట్లు** భూమికి లోగడ వలనే మామూలు మార్గము మరియు సదరాస్థిపై యాజ్మెంటు హక్కులు కలవు.


Dt: 18-07-2025
VIJAYAWADA.

**ఇట్లు,**
**డి.సాయిశుభశ్రీ, ఎల్.ఎల్.యం,**
**కె.వి.ఎస్.డి.రవితేజ, ఎల్.ఎల్.యం, (U.K).**
**అడ్వకేట్స్,**
**# 20-4-15/1, "శ్రీనివాసమ్", సెక్టార్. 1, 2వ గేటు,**
**లోటస్ ల్యాండ్ మార్క్, 5వ లైను,**
**కేదారేశ్వర్రి పేట్, విజయవాడ-520003.**
**ఫోన్ నెం: +91-8639321446,**
**+91-8919420544.**



## ప్రయాణీకులకు మెరుగైన ఆర్టీసీ సేవలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రయాణికులకు మెరుగైన ఆర్టీసీ సేవలే లక్ష్యంగా ప్రత్యేక దృష్టితో ముందుకెళ్తున్నట్లు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. శుక్రవారం ఒంగోలు డిపో నూతన బస్సును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సును నడిపి అందరిని అబ్బురపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మీడియాతో మాట్లాడుతూ ప్రయాణీకులకు మెరుగైన ఆర్టీసీ సేవలే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం ఆర్టీసీ రీజనల్‌లో 164 కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. 400 సర్వీస్‌ల ద్వారా ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సత్యన్నారాయణ, డిపో మేనేజర్ ఘట్టమనేని శ్రీనివాసరావు, టిడిపి నేతలు ఉన్నారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అవినీతికి పాల్పడ కుండా మహిళల అభివృద్ధికి అధికారులు విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యం లో స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో శుక్రవారం బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా మెప్మా ఆధ్వర్యంలో రుణసదుపాయం పొందిన ఆటో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా రిసోర్స్ పర్సన్స్ గ్రూప్ సభ్యుల వద్ద డబ్బులు తీసుకోకుండా మహిళల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే ప్రభుత్వం శిక్షిస్తుందని పట్టణంలోని 24వ వార్డు లో అవక



తవకలు జరిగాయని తెలిసిందని త్వరలో చర్యలు తీసుకు ంటామని అన్నారు. ప్రతి మహిళను లక్షాధి కారిని చేయడమే ప్రభుత్వం ఉద్దేశం అని పేర్కొన్నారు. కొందరు డ్వాక్రా లీడర్లు సబ్యులు బ్యాంకులో చెల్లించమని ఇచ్చిన డబ్బులు కట్టకుండా సొంతానికి వాడుకున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ప్లాస్టిక్ ని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వస్తు వులను వాడకుండా చూడాలని అమ్మకం దారులతో పాటు వినియోగ దారులపైన కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్లాస్టిక్ నివారణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు వినియోగాన్ని ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఏవైనా క్యారీ బ్యాగులు అమ్ముతున్నట్లు ఉంటే వారిపై కఠినమైన చర్యలు తీసుకొని చట్టపరంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, సిటీ మిషన్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, డి.ఆర్.డి.ఎ శ్రీనివాసరావు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే నరేంద్రవర్మ





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మాజీ సైనికుల సమస్యలు పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలని మాజీ సైనికుల సంక్షేమ సంఘం సభ్యులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేశారు. స్థానిక సూర్యలంక రోడ్డులోని టీడీపీ ఆఫీసు లో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి మాజీ సైనికుల కు సంబంధించిన పలు అంశాలపై వినతిపత్రాం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అందజేశారు. బాపట్ల అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పుట్టా ఆదిశేషా రెడ్డి, షేక్ మొహినుద్దీన్ లతో సహ కమిటీ సభ్యులు అందరికి శాసన సభ్యులు అభినందనలు తెలియ జేశారు. కమిటీ సభ్యులు మాజీ సైనికులకు మంచి సేవలు అందించాలి అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ దేశ సేవ చేసిన మాజీ సైనికులకు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా పార్టీలకు అతీతంగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మాజీ సైనికులకు కార్పొరేషన్ ఏర్పాటు గురించి అనౌన్స్ చేసిన సంగతిని కూడా శాసన సభ్యులు వేగేశన గుర్తు చేశారు. మాజీ సైనికులకు సెల్యూట్ చేసి తన దేశ భక్తిని చాటుకున్న శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి ప్రతిగా సెల్యూట్ చేసి మాజీ సైనికులందరూ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ను, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డిని దుశ్శాలువాలతో ను పుష్పగుచ్ఛాల తోను సన్మానించారు. బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీతా సారధి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి, జిల్లా కమిటీ కార్యనిర్వాహక సభ్యురాలు మాధవీలత మొదలగు వీర నారిమణులు, మాజీ సైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ లలిత్‌సాగర్‌ను కలసిన సిపిఎం నాయకులు



ముండ్లమూరు మేజర్ న్యూస్. టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ను మండల సిపిఎం నాయకులు శుక్రవారం కలిశారు. మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సాగర్ ను కలిశారు. మండలంలో సమస్యలు పరిష్కరించాలి ముండ్లమూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కరించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ లలిత సాగర్ ను కలిసారు మారెళ్ళ దగ్గర ఈదరవాగుపై ముండ్లమూరుదగ్గర చిలకలేరు పై ఈదర దగ్గర వాగుపై బ్రిడ్జిలు నిర్మించాలని మారెళ్ళ నుండి గంగన్నపాలెం వరకు తారు రోడ్డు ఏర్పాటు చేయాలని మారెళ్ళ నుండి సుంకర వారి పాలెం రామాయపాలెం మీదుగా తిమ్మాయపాలెం వరకు పాడైపోయిన తారు రోడ్డు పునరుద్ధరించాలని కెల్లంపల్లి జమ్ములమడక ఈస్ట్ కంభంపాడు తదితర గ్రామాల్లో పట్టాలిచ్చి పాసుపుస్తకాలు ఇవ్వని వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని 9వ విడత భూ పంపిణీలో ముండ్లమూరు మండలంలోని అనేక గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను పంపిణీ చేయించాలని అర్హులైన ప్రతి కుటుంబానికి మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ సాగర్ కు అందజేశారు. దీనిపై స్పందించిన డాక్టర్ లలిత్ సాగర్ వెంటనే తదితర శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో పార్టీ మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు పంటా ఏడుకొండలు గాలి వెంకటేశ్వర్లు పొట్లూరు సుబ్బారావు పావులూరు హనుమయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలను దర్శించుకున్న కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి లలితకుమారి





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో వెలసిన సుప్రసిద్ధమైన స్వయంభూగా వెలసిన శ్రీమతి బాలా త్రిపుర సుందరి దేవి, శ్రీపార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి అమ్మవార్లను కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి లలిత కుమారి శుక్రవారం దర్శించుకుని పూజ నిర్వహించారు. ప్రధానన్యాయమూర్తి లలిత కుమారి రాకతో ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు ఆమెకు ఎదురేగి పూర్ణకుంభంతో మేళ తాళాలతోస్వాగతం పలికారు. అనంతరం శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారికి మహా న్యాస పూర్వక అభిషేకం నిర్వహించి ప్రధాన అర్చకులు అయిన ధూపాటి విశ్వన్నారాయణ శర్మ ప్రత్యేక అర్చనలు చేసి దర్శింపచేసున్నారు. ఆమెకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో పూర్ణకుంభంతో మేళతాళాలతో అర్చకులు ఆమెకు ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరం శ్రీ చక్ర పీఠం వద్ద ప్రత్యేక కుంకుమార్చనలు చేశారు. ఈ కార్యక్రమానికి ఆలయ అధికారి రంగరాజు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి థల్ సైనిక్ క్యాంప్‌లో క్విస్ ఎన్‌సిసి క్యాడెట్



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని క్విస్ ఇంజ నీరింగ్ కళాశాలలో బీటెక్ రెండో ఏడాది చదువుతున్న విద్యార్థి ఎన్ సీసీ అబ్‌స్టికల్ ట్రెనింగ్‌లో సత్తాచాటాడు. ప్రతిష్టాత్మక థల్ సైనిక్ క్యాంప్‌కి సెలెక్ట్ అయ్యాడు. 34 ఆంధ్రా ఎన్ సీసీ బెటాలియన్ ఒంగోలు నుంచి జాతీయస్థాయి థల్ సైనిక్ క్యాంప్‌కి వెళ్లనున్నాడు. ఈ నెల 7వ తేదీ నుంచి 16 వరకు అనంతపురంలో జరిగిన థల్ సైనిక్ క్యాంప్‌లో వివిధ అంశాల్లో సత్తాచాటడంతో జాతీయస్థాయి క్యాంప్‌కి ఎంపికయ్యాడు. అంతకుముందు ఒంగోలు, చీరాల తదితర ప్రాంతాల్లో కూడా టెంట్ పిచ్చింగ్, అబ్‌స్టికల్ ట్రెనింగ్ తదితర పోటీల్లో గెలుపొంది ప్రశంసలు అందుకున్నాడు. ఇప్పుడు జాతీయస్థాయిలో సత్తాచాటనున్నాడు. ఈ మేరకు ఇటీవలే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. థల్ సైనిక్ క్యాంప్‌కి ఎంపికైన విజయ్‌ని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు అభినందించారు.



## ఆరోగ్యశాఖ మంత్రిని కలసిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సచివాలయం 2వ బ్లాక్‌లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీరాలకు మంజూరైన క్రిటికల్ యూనిట్ గురించి కొద్ది సేపు మంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. వైద్యం పరంగా చీరాలకు కావాల్సిన అవసరాలు గురించి ఎమ్మెల్యేమాల కొండయ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## కలెక్టర్ వెంకటమురళికి సత్కారం



బాపట్ల, మేజర్‌న్యూస్: చీరాల కుప్పడం చేనేత చీరకు ఢిల్లీలో జాతీయ అవార్డు అందుకున్న బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని పలువురు ఘనంగా పూలమాలలతో సత్కరించారు. కలెక్టర్ ముందు చూపు ఆలోచనతో నేడు చీరాలతో పాటు బాపట్ల జిల్లాకు మంచి పేరు వచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్టీఐ ఎక్స్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల వెంకటేశ్వర్లు, ట్రైబల్ నాయకులు, ఆర్టీఐ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ దేవరకొండ రాము, స్టేట్ సెక్ర టరీ బ్రహ్మారెడ్డి, బాపట్ల జిల్లా అధ్యక్షులు మద్దిబోయిన అమృత్ రాజు, పట్టణ అధ్యక్షులు హేబేలు పాల్గొన్నారు.

## నేడు గొట్టిపాటి లక్ష్మి పర్యటన



దర్శి మేజర్ న్యూస్. నియోజకవర్గంలో శనివారం దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పర్యటించనున్నారు. దర్శి లోనే ఆమె నివాసం వద్ద సాయంత్రం నాలుగు గంటలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులకు పంపిణీ చేస్తారు. అనంతరం దర్శిపట్నంలో నాలుగో వార్డ్ లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొంటారని తెలిపారు టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొనాలని కోరారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రజాపతి



పామూరు, మేజర్‌న్యూస్: ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో శబరిమల పర్వతం మారుమోగింది. శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షుడు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి నేతృత్వంలో జరిగిన అయ్యప్ప యాత్ర భక్తిశ్రద్ధలతో సాగింది. పవిత్ర పంబా నదిలో స్నానంతో ప్రారంభమైన యాత్రలో భక్తులు ఇరు ముడ కట్టలతో శబరిమల శిఖరాన్ని అధిరోహించి, స్వామి వారి దివ్య దర్శనం పొందారు. యాత్రలో అల్లరి గంగా ధర్ (చక్రిరెడ్డి), మాడ మల్లేష్, ఎల్ఐసి సాయిబాబా, అల్లరి సాయన్న, గంగా ధర్, ముత్యం తదితరులు పాల్గొన్నారు. అయ్యప్ప సన్నిధిలో నిలిచిన ప్రతి క్షణం అంత్యంగా నిలిచింది అంటూ ప్రజాపతి శ్రీనివాసులు వ్యాఖ్యానించారు.



ఒంగోలు నగరంలోని క్విస్ కాలేజీ రోడ్డులో సుమతి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్



# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం: ఎమ్మెల్యే ముత్తుముల

రాచర్ల, మేజర్‌న్యూస్: సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా చోళవీడు గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పర్యటించారు. గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం లో భాగంగా రాచర్ల మండలం, చోళ్ళవీడు గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు మహిళలకు వివరించి కరపత్రాలను పంపిణి చేశారు. ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గ్రామంలోని సమస్యలను మహిళలను అడిగి తెలుసుకున్నారు.



అనంతరం గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు అరాచక పాలనతో రాష్ట్రాన్ని దివాళా తీయిస్తే, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి సంక్షేమాన్ని అందించటం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొక్కటికిగా అమలు చేస్తున్నామని, ప్రజలకు మేలు చేయటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇచ్చిన వినతులను స్వీకరించి వాటిని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగా నంద్, మాజీ జడ్పీటీసీ బత్తిని వెంకటేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజశేఖర్, బత్తిని రామకృష్ణ, గోతం వెంకట రంగయ్య, దూదేకుల అల్లావలి, గొల్ల రామాంజ నేయులు, పిడతల శేఖర్ రెడ్డి, బత్తిని కిట్టయ్య పాల్గొన్నారు.

# 'బంగారు కుటుంబాల'కు మార్గదర్శకులను గుర్తించాలి

## నేడు 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'ను విజయవంతంగా నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేదరి కాన్ని రూపుమాపడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పి-4 విధానాన్ని రూపొందించిందని, ఈ కార్య క్రమంలో భాగంగా అర్హులైన బంగారు కుటుంబా లను, మార్గదర్శకులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలసి జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో సమావేశమై జీరో పావర్టీ పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం, పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 74,911 'బంగారు కుటుంబాలను ప్రాథ మికంగా గుర్తించామన్నారు. వీరికి కావాల్సిన అవసరాలను గుర్తించడంతోపాటు వాటిని సమ కూర్చి ఆయా కుటుంబాలకు అండగా ఉండే మార్గ దర్శకులను కూడా ఈ నెల 25వ తేదీ లోపు గ్రామ, వార్డు సభలు నిర్వహించి గుర్తించాలన్నారు. జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం 'స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర' కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహిం చడంతో పాటు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధుల ను భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయ వంతంచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫెరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, జాన్సన్, సత్యనారాయణ, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డ్వామా, డిఆర్డిఏ, మెప్మా, హౌసింగ్ పిడిలు జోసెఫ్‌కుమార్, నారాయణ, శ్రీహరి, శ్రీని వాస ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, డిటిసి సుశీల, డిసిఓ పద్మశ్రీ, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎస్‌ఈ బాల శంకరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొనగా, క్షేత్రస్థాయి నుండి నియో జకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# పల్లెపాలెం స్కూలును హైస్కూలుగా అప్‌గ్రేడ్ చేయాలి

## హైస్కూలు కోసం స్థల పరిశీలన

## గ్రామస్తులతో చర్చించిన డిప్యూటీ డిఇఓ చంద్రమౌళేశ్వరరావు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పల్లెపాలెం(సౌత్)లోని మండల ప్రజా పరిషత్ స్కూల్ ను 10వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేయాలని గ్రామస్తులు స్పందనలో అర్జీ ఇవ్వడం జరిగింది. దానిపై స్పందించిన కలెక్టర్ డీఈఓ ను సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాలని ఆదేశాలు ఇచ్చారు. దాని నిమి త్తం ఒంగోలు ఉప విద్యాశాఖ అధికారి చంద్ర మౌళేశ్వరరావు శుక్రవారం సాయంత్రం సౌత్ పల్లెపాలెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, సందర్శించి హై స్కూలుకు ఏర్పాటు చేయడానికి వసతులు ఉన్నాయో లేవో పరిశీలించారు. గ్రామస్తుల అభిప్రాయాలను తెలు సుకున్నారు. పల్లెపాలెం నుండి కొత్తపట్నం హైస్కూల్‌కు సుమారు 370మంది విద్యార్థులు వెళు తున్నారని, మరో 300 మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూల్‌కి వెళ్తున్నారు. ఐదవ తరగతి చదివిన విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో దూరము వెళ్లలేక డ్రాప్ అవుట్ గా మారుతున్నారు. గతంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలగా ఉండేదని అయితే 2009వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రద్దు చేసింది అన్నారు. అప్పటి నుండి డ్రాప్ అవుట్స్ పిల్లలు ఎక్కువ అవుతున్నారు. దీనిపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు అర్జీ సమర్పించడం, అనంతరం విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకుని వెళ్లి చర్చించి హై స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇ అనంతరం ఉప విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల కు హైస్కూల్ గా మారడానికి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు అవసరము ప్రభుత్వ పాఠశాలకు కూడా అవేవసరమన్నారు. హై స్కూల్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి గ్రామస్తుల అభిప్రాయాలను జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారిని పద్మావతి, ఎంపీటీసీ నరసింహారావు మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, సౌత్ స్కూల్ చైర్మన్, పిన్ని దేవప్రసాద్ విశ్రాంత ఉపాధ్యాయుడు పిన్ని యానాధరావు, మహిళలు పాల్గొన్నారు.

# వాడివేడిగా సర్వసభ్య సమావేశం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్నగంజాం మండల ప్రజ పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అధ్యక్షతన యంపిటిసి విజయ పర్యవేక్షణలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సమవేశంలో మోటుపల్లి సర్పంచ్ వడ్లముడి సంబశివరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గృహనిర్మాణ దారులకు తక్కవ ధరకే సిమెంటు ఇప్పిస్తానని మభ్యపెట్టి డబ్బులు వసూలు చేస్తుంటే లబ్ధిదారులకు ఏలా న్యాయం చేస్తారని గృహనిర్మాణ శాఖ అధికారులను ప్రశ్నించారు. వైస్ ఎంపిపి కె.బాబురావు మాట్లాడుతూ చింతగుంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం పూర్తి అయిన ఇంతవరకు ప్రారంభించకపోవటంతో అసాంఘిక కార్యక్రమలకు నెలవుగా మారిందని త్వరగా ప్రారంభించాలని శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ ఝాన్సీ కోరారు. కొత్తపాలెం సర్పంచ్ ఆసోది బ్రమ్మనందరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం కూలే స్థితిలో వుందని వాటిని త్వరితగతిన తొలి గించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎంపిడిఓ విజయ, తహశీల్దార్ జె.ప్రభాకరరావు, వైస్ ఎంపిపిలు కాటురి బాబురావు, తుమ్మలపెంట ప్రసన్న లక్ష్మీ,సర్పంచులు అశోది బ్రహ్మానందరెడ్డి, వడ్లముడి సంబశివరావు, ఇంకోల్లు సిడిపిఓ ఝాన్సీ, ఏపిఓ లక్ష్మీ దేవి, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, ఇవో, పివోఆర్డి సుధాకర్, ఏపిఏమ్ సుబ్బారావు, వైద్య శాఖదికారులు చరణ్ శ్రీ సాయి, నాగేంద్రం, వ్యవసాయ శాఖ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పండగ వాతావరణంలో సుపరిపాలన తొలి అడుగు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా లక్ష్యంగా శుక్రవారం మండల కూటమి నాయకుల ఆధ్వర్యంలో చిన్నగంజాం సోపిరాల గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమన్ని పండగ వాతావరణంలో నిర్వహిం చారు. సోపిరాల నందు గల బూత్ నెంబర్ 274 కన్వనర్ ధర్మవరపు యేసు నారాయణ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి తిరిగి చంద్రబాబు అమలుపరిచిన పథకలను వివరిస్తూ జరిగిన లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తుమ్మలపెంట జయరావు, గంటా నరసింహారావు, మోటుమర్రి రామసుబ్బారావు, పల్లపోలు లక్ష్మీనారాయణ, గంటా వెంకట నారాయణ, పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

## టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం ఉదయం కనిగిరి పట్టణంలో అమరావతి గ్రౌండ్స్ నందు శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్ట్ శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి యువనేత, సి.ఎస్.పురం పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రముఖ కంటివైద్య నిపుణులచే వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆస్పత్రి నందు కంటి ఆపరేషన్లు చేయిస్తారని కంటి సంబందిత వ్యాధిగ్రస్థులు మండల ప్రజలు ఉచిత కంటి వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలని కంటి వ్యాధిగ్రస్తులు తమ ఆధార్ కార్డులు, ఫోన్ తీసుకురావాలని మన్నేపల్లి కార్తీక్ అన్నారు.

## మైనార్టీల సంక్షేమం అన్ని విధాల బిజెపి ప్రభుత్వంలోనే సాధ్యం



పొదిలి, మేజర్‌న్యూస్: ముస్లిం మైనార్టీల సంక్షేమం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలోనే ప్రభుత్వంలోనే సాధ్యమని సీనియర్ బిజెపి నాయకులు ఆకు పాటి లక్ష్మణ, బిజెపి జిల్లా కో కన్వీనర్ సయ్యద్ ఖాదర్ బాషలు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పట్టణంలోని 11వ వార్డులలో వారు ఇంటింటికి తిరిగి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాలు అందించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బిజెపినాయకులు నూతక్కి నాగేశ్వరరావు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎస్టీ సెల్ అధ్యక్షులు దాసుకృష్ణ



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయితీ ఎస్‌టీ సెల్ విభాగం అధ్యక్షుని గా దాసుకృష్ణ (కిట్టు) నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం వైసిపి సమన్వయకర్త అన్నా రాంబాబు, నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ లను కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ముల్లా ఖాదర్ బాష, కాటూరి అశోక్, చాంద్ బాషా, బోడపాటి అశోక్,శివ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధనగ్న ప్రదర్శనతో పారిశుద్ధ్య కార్మికుల నిరసన




కనిగిరి, మేజర్‌న్యూస్:మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించ డంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె శుక్రవారం మూడవ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మెలో భాగంగా కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన ద్వారా నిరసన తెలియజేశారు. పట్టణంలోని ప్రధాన వీధులలో అర్ధనగ్న ప్రదర్శన ద్వారా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.కనిగిరి మున్సి పాలిటీలో జనాభాకు తగ్గట్టు పారిశుధ్య కార్మికులు లేరని అదనపు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. సంక్రాంతి కానుకలు ఇవ్వాలని, పనిముట్లు అందజేయాలని, దుస్తులు పంపిణీ చేయాలని, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చార్లెస్, లక్ష్మయ్య, ప్రసాద్, సిఐటియు నాయకులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజరన్యూస్: లైన్ మరమత్తులు దృష్ట్యా 19వ తేది శనివారం చీమకుర్తి పట్టణము లోని జవహర్ హాస్పిటల్, బంగారమ్మ తోపు, దిన్నెపురం, నవాబ్ పేట, ఇసుకవాగు సెంటర్, గంగవరం రోడ్ చెంది యున్న గృహ, గృహేతర మరియు పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయము 9.00 నుండి మధ్యాహ్నం. 2.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది కావున వినియోగదారులు సహకరించగలరు చీమకుర్తి, విద్యుత్ శాఖ ఇంజనీర్ టి.చంద్ర శేఖరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# శబ్ధం చేసే సైలెన్సర్‌లపై ఉక్కుపాదం

**మోడిఫైడ్ సైలెన్సర్లలను రోడ్ రోలర్‌తో ధ్వంసం**

**ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరిక**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని శాంతి భద్రతలు, నేరాలు నియంత్రణ, వాహనదారుల ట్రాఫిక్ ఉల్లంఘనలు నివారించడం, రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా చూడటమే లక్ష్యంగా ఒంగోలు టౌన్ పరిధిలో విపరీతమైన ధ్వని పుట్టించే సైలెన్సర్ల బైకర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. గత ఆరు నెలలో ఒంగోలు టౌన్ పరిధిలో ట్రాఫిక్ పోలీస్‌లు ప్రత్యేక తనిఖీలు చేపట్టి ద్విచక్ర వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్ల ద్వారా అధిక శబ్దం చేసే 550 సైలెన్సర్‌లను సుమారు 25 లక్షలు విలువ గల వాటిని శుక్రవారం ఒంగోలులోని మంగమూరు రోడ్డు, రత్నదీప్ స్టోర్సెంటర్ వద్ద రోడ్ రోలర్‌తో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ కొంతమంది ఆకతాయిలు రోడ్లపై, కాలేజీల వద్ద, బహిరంగ ప్రదేశాలలో బైకులకు అధిక శబ్దం చేసే మాడిఫైడ్ సైలెన్సర్‌లు అమర్చుకుని భయాందోళన కలిగిస్తు న్నారన్నారు. దీనివల్ల శబ్ద కాలుష్యం ఏర్పడి, ప్రజ లకు ఎంతో నష్టం కలుగుతోందన్నారు. హెల్మెట్ ధరించిన వాహనదారులను జిల్లా ఎస్పీ అభినం దించారు. త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్, నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలు, ఓవర్ స్పీడ్, మాడిఫైడ్ సైలెన్సర్‌లు ఉన్న ద్విచక్ర వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది. వాహనాల నెంబర్ ప్లేట్లు యం.వి యాక్ట్ నిబంధనల ప్రకారం ఉండాలని,వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్,రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ ఇతర ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ట్రాఫిక్ ఎస్సైలు కోటయ్య, శ్రీనివాసరావు, శివప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## నన్నెవరూ బెదిరించలేదు... భయపెట్టలేదు

**మొదటి పేజీ తరువాయి** తనను పరామర్శిస్తే సాక్షిలో మాత్రం రాజకీయ కోణంలో ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా తనకు ఫోన్ చేసి పరోక్ష హెచ్చరికలు చేసినట్లు తప్పుడు కథనం అల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఏలూరి బాధిత రైతులను పరామర్శించడం నేరమా.. పాపమా అని రైతు సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షి అసత్య వార్తలను ప్రచు రించడంలో దిట్ట అని, అసత్య కథనాలు రాయడం పరిపాటిగా మారిందన్నారు. బర్లీ రైతు సంక్షేమం కోసం ఎమ్మెల్యే ఏలూరి గత మూడు నెలలుగా నిర్విరామంగా విశ్రమించకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును ఒప్పించి రైతులకు అండగా నిలిస్తే, సాక్షిలో తప్పుడు వార్తలు ప్రచురించడాన్ని వ్యతిరేకిస్తూ రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. నిరసనలో పాల్గొంటే భయపెట్టారు బెదిరించారని వార్త రాశారని దానిని ఖండిస్తున్నట్లు వెల్లడించారు. తాను 40 ఎకరాలలో పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించేందుకు సీఎం యాప్‌లో సైతం నమోదు చేసుకున్నానని వెల్లడించారు. పనికిరాని పొగాకును మాత్రమే ఎరువుగా వాడేందుకు తొక్కించానని మిగిలిన పంట అంతా విక్రయానికి సిద్ధం చేసి తన గోదాములో భద్రపరిచినట్లు తెలిపారు. ప్రతి చివర ఆకు వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే ఘంటాపథంగా చెప్పారని రైతు సుబ్బారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి బర్లీ రైతుల కోసం దేవుడు రూపంలో వచ్చాడని, కాలుకు బలపం కట్టుకొని పనిచేశారని తానే స్వయంగా ఎమ్మెల్యే ఏలూరికి వివరించినట్లు తెలిపారు. చెడు కథనాలతో రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించవద్దని తెలిపారు. రైతుల ధైర్యాన్ని దెబ్బతీయొద్దని ఇకనైనా అసత్య వార్తలు కథనాలను రాయడం మానుకోవాలని, రైతుల అభ్యున్నతికి రైతుల్లో ధైర్యాన్ని నింపి రైతులకు ఉపయోగపడే వార్తలను కథనాలుగా ఇవ్వాలని రైతు సుబ్బారెడ్డి హితవు పలికారు.

## ఘనంగా అడుసుమల్లి జన్మదిన వేడుకలు

### – టిడిపి నేతల సన్మానంతో శేషమహల్ సందడి

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి జన్మదిన వేడుకలు గురువారం స్థానిక శేషమహల్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పెద్దఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి ప్రభాకర్ చౌదరికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ పరంగా నిరంతరం పని చేసే సేవాభావం కలిగిన నేతల్లో అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి ప్రథమస్థానంలో ఉంటారన్నారు. పార్టీకి అంకిత భావంతో పనిచేసే నాయకులుగా ఆయన అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు పువ్వాడి రామారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, మన్నం రమణయ్య, మెంటా నరసింహారావు, నొసం నాగేంద్ర చారి, ఎల్లమందల రహిముల్ళ, తోట రవి, బండ్ల నారాయణ, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి: సీఐ, ఎస్ఐ


పొదిలి, మేజర్‌న్యూస్: విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సీఐ టి. వెంకటేశ్వర్లు, ఎక్స్చేంజ్ సీఐ టీ.అరుణ కుమారి ,ఎస్సై వివేమనలు కోరారు. శుక్రవారం మండలంలోని ఉప్పలపాడు జడ్పీహెచ్ హై స్కూల్ లో వారు విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాల మీద అవగాహన కల్పించారు.విద్యార్థి దశ నుండి డ్రగ్స్, సైబర్ క్రైమ్ నేరాలు మీద అవగాహన కలిగి ఉండి తల్లిదండ్రులకు వాటి గురించి వివరించాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో అధికారుల పనితీరు వేగవంతం చేయాలి: కలెక్టర్

సూర్యా ప్రతినిధి బాపట్ల: రెవిన్యూ శాఖ నిర్వహించే వివిధ ప్రభుత్వ పథకాల అమలు, పనితీరును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచన చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు సంబంధించి ఆధార వెరిఫికేషన్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. అన్నదాత సుఖీభవ కు సంబంధించిన ఆధార్ వెరిఫికేషన్, జాయింట్ ఎల్పిఎం సమస్యలు, వెబ్ లాండ్ లో మార్పులు చేర్పులను ఈనెల 23వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. ఒక్కో అధికారి ఒక గ్రామానికి వెళ్లి పి4 కార్యక్రమ విషయమై పర్యవేక్షించాలన్నారు.ఇండ్ల స్థలాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి యొక్క దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ డివిజన్ అధికారులకు సూచించారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. చీరాల, బాపట్ల,రేపల్లె రెవిన్యూ డివిజన్లో ఆన్లైన్ ద్వారా వచ్చిన ఇళ్ల స్థలాల దరఖాస్తుల విషయమై రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఇళ్ల స్థలాల కేటాయింపుకు అర్హులైన వారికి సరిపడా స్థలం ఉన్నదా, లేదా అనేది గుర్తించాలన్నారు. పోలీస్ శాఖ వారు నుండి హిట్ అండ్ రన్ కేసులపై ఎఫ్ఐఆర్ కాపీలు తెప్పించుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ డివిజన్ అధికారులకు ఆయన సూచించారు. బాపట్లలో 19, చీరాలలో 5 కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. యుద్ధంలో ప్రాణం త్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు స్థలం కేటాయింపులో చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారులకు సూచించారు. యుద్ధంలో చనిపోయిన వారి భార్యలకు 300 గజం స్థలం వారు కోరిన చోట ఇచ్చుటకు స్థల సేకరించి ఆ వివరాలను ఆగస్టు 10వ తేదీ లోపు తెలియజేయాలని ఆయన తెలిపారు. ఆగస్టు 15వ తేదీన ఆ స్థలాలను మంత్రివర్యులు చేతుల మీదుగా ఆ కుటుంబాలకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో స్మశానవాటికల కొరకు స్థలాలను కేటాయించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులకు సూచించారు. ఏ ఒక్క గ్రామంలో కానీ, కాలనీలో కానీ స్మశాన వాటికలు లేవనే ఫిర్యాదులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనకరాజు, సిపిఓ షాలేమ్ రాజు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, బాపట్ల, చీరాల,రేపల్లె డి ఎల్ డి వో లు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ కన్యకాపరమేశ్వరికి ఆషాఢ సారె సమర్పణ

కనిగిరి ,మేజర్ న్యూస్ :పట్టణంలోని రామాలయ వీధిలో వేంచేసియున్న వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు శుక్రవారం ఆర్యవైశ్య మహిళలు భక్తి శ్రద్ధలతో ఆషాడ మాసం సారె సమర్పించారు. ఈ సందర్భంగా కనిగిరి శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం నుంచి మహిళలందరూ మేళతాళములు మంగళ వాయిద్యములతో అమ్మవారి దేవాలయం వద్దకు వచ్చి అమ్మవారికి సారే సమర్పించారు .అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన కార్యవర్గ సభ్యులు, మహిళ భక్తులు మరియు ,షిరిడి సాయిబాబా దేవస్థానం కార్యవర్గము పాల్గొన్నారు.



# వైభవంగా నారాయణస్వామి గ్రామోత్సవం

సిఎస్ పురం,మేజర్ న్యూస్,,ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు స్వామివారి ఆరాధన మహోత్సవం సందర్భంగా గురువారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణస్వామి గ్రామోత్సవం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీ గిరిరాజు నరసింహబాబు,ధర్మకర్త కె.చినఆదినారాయణ అధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా దేవస్థానంలో స్వామివారికి దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ వేదపండితులు ప్రత్యేక పూజలుచేసి అనంతరం పంచహారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టరుమీద పీఠంపై అలంకరణ





చేసిన శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణస్వామి విగ్రహాలను ప్రతిష్టించి ఇఓ,ధర్మకర్త, ఉభయదాతలు పామూరు మండలం చట్టుమడుగు వాస్తవ్యులు ముప్పవరపు కేశయ్య రమణమ్మ కుటుంబసభ్యులతో ప్రత్యేక పూజలు చేయించి గ్రామోత్సవం ప్రారంభించారు. ఈసందర్భంగా మిట్టపాలెం,కోవిలంపాడు పురవీధుల్లో మేళతాళాలు తప్పెట్లు బాణసంచా పేలుళ్ళమధ్య స్వామివార్ల గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం ఇఓ నరసింహబాబు,ధర్మకర్త కె.చినఆదినారాయణ, దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్,ఉభయదాతలు,భక్తులు,దేవస్థానం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.




## మూడో రోజు పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నగర పంచాయతీలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మూడో రోజు సమ్మె చేయడం జరిగిన ది ఈ సమ్మెకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి ఆశా వర్కర్ల యూనియన్ మరియు గిద్దలూరు మండలం సిఐటియు కార్యదర్శి బండా నర్సింహులు పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చిన హామీలకు జీవోలు ఇవ్వాలని అలాగే సమాన పనికి సమానమైతనం ఇవ్వాలని కొనసాగించాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు విశ్రాంతి అమ్మ అం గన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు మునెమ్మ, మున్సిపల్ నాయకులు జి మురళి రంగయ్య సంటయ్య పాపయ్య బాలయ్య మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## 15వ వార్డులో 'సుపరిపాలన తొలిఅడుగు' ఇంటింటి ప్రచారం

అద్దంకి, మేజర్‌న్యూస్:అద్దంకి పట్టణంలోని 15వ వార్డు పరిధిలోని గీతా మందిరం ఎదురు బజారులో ఇంటింటికి కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై ప్రచారం నిర్వహించారు. కుటమీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను ప్రణాళిక బద్దంగా అమలు చేస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సారధ్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకి అన్ని విధాల వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు చుండూరి మురళి సుధాకర్ రావు, అంకం నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కురిచేటి సుబ్బారావు, బాణాల రవికుమార్, విద్యాసాగర్, బొప్పుడి లక్ష్మీనారాయణ, సామా చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



అద్దంకి, మేజర్‌న్యూస్:గత ఆరు రోజుల నుండి మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు చేస్తున్న సమ్మె తెలిసిందే. కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న సమ్మెకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు జ్యోతి రమేష్ బాబు, కోశాధికారి చెన్నుపల్లి నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. శుక్రవారం జరిగిన సమ్మెలో భాగంగా కార్మికులందరూ ఒంటి కాలిపై నిలబడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా కార్మికుల హక్కులు మాత్రం తీరటం లేదని ఏ ప్రభుత్వం వచ్చిన కార్మికుల పట్ల ఒకే విధమైన వైఖరి అవలం బించడం జరుగుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధానాలను ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని గత ప్రభుత్వమైన ఇప్పుడు కూటమి ప్రభుత్వం అదే విధానం కొనసాగించటం చాలా బాధాకరమని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తంగి రాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్ యూని యన్ జిల్లా అధ్యక్షులు పి ఆదాం, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు వి జాన్, శామ్యూల్. కె మారుతి, జి మార్కు, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కోలాట బృందానికి రూ.15 వేలు విరాళం



నగరం, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉంటూ సాంప్రదాయాల్లో భాగమైన కోలాటంలో మహిళలంతా భాగస్వాములు కావాలని, గ్రామాభివృద్ధికి ఇలాంటి సేవాకార్యక్రమాల్లో తనవంతు సాయం ఎల్లప్పుడూ అందజేస్తానని డాక్టర్ క్రాప రాహుల్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఏలేటిపాలెం గ్రామానికి చెందిన శ్రీ నీలంపాటి లక్ష్మీ అమ్మవారి కోలాట బృందానికి డాక్టర్ రాహుల్‌కుమార్ రూ.15 వేలు విరాళాన్ని గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకిశెట్టి శ్రీనివాసరావు ద్వారా కోలాట బృందానికి అందజేశారు. కోలాట బృందానికి ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ రాహుల్‌కుమార్‌ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో ఏలేటిపాలెం, వెలమవారిపాలెం గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు నన్నా జయరావు, పరిశా శ్యాంబాబు, మస్తాన్‌వలి, శంకర్‌బాబు, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కె.వి.నరసయ్య లక్ష్మమ్మ కళాశాల అభివృద్ధి: కదిరి పార్థసారది



సిఎస్ పురం,మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నట్లు కదిరిబాబురావు విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారధి అన్నారు.శుక్రవారం జిల్లాపరిషత్ ప్లస్ కళాశాలలో అభివృద్ధి కమిటీ, సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ పాఠశాల ప్లస్ కళాశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని పాఠశాల ప్లస్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి మంచిపేరు తీసుకువచ్చేలా సిబ్బంది కృషిచేయాలని అన్నారు.అదేవిధంగా నాణ్యమైన రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని వంట నిర్వాహకులపై తల్లిదం డ్రులు ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని వంట నిర్వాహకులకు సూచించారు. ఈసమా వేశంలో కదిరి పార్థసారధి, ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, ప్రధానో పాధ్యాయుడు బి.ప్రసాద్, పియంసి ప్రతిని ధులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యా యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంచాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థుల హాజరు పెంచి తరగతుల స్థాయిని బట్టి సామర్థ్యాలు ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ లు ఆర్. శోభా చంద్, జి శేషుగోపాలం ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలో ఉన్న ఏజీకే పేటలో గల మోడల్ ప్రైమరీ పాఠశాలను వారు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఒకటవ తరగతి అర్హత గల విద్యార్థులందరినీ ఎవరు డ్రాప్ అవుట్ లేకుండా చూసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం తీసుకోవాలన్నారు రికార్డులను పరిశీలించారు.

## డిప్యూటీ ఎంపిడివోగా మురళీ బాధ్యతలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ డిప్యూటీ అభివృద్ధి అధికారిగా మాకినేని మురళి బాధ్యతలు చేపట్టి విధుల్లో చేరారు. ఈయన దర్శి సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి పదోన్నతిపై త్రిపురాంతకం డిప్యూటీ ఎంపీడీవోగా బదిలీపై బాధ్యతలు చేపట్టారు.

## మంచికల సుగుణమ్మను పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్ న్యూస్: ఒంగోలు ఆస్టర్ రమేష్ హాస్పిటల్ నందు కొనకనమిట్ల మండలం గనివేనిపాడు గ్రా మానికి చెందిన మంచికల సుగుణమ్మ కాలు ఆపరేషన్ చేయించుకొని హాస్పిటల్ లో ఉండగా విషయం తెలుసు కున్న గిద్దలూరు మాజి శాసన సభ్యులు, మార్కాపురం నియో జకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు సుగుణమ్మని పరా మర్శించి డాక్టర్‌లకు మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.




# CHLOROPHYLL ORGANICS

In Pursuance to the Order No 2900(E) Dated 24th October 2015 Issued by Department of Agriculture, Co-operation and Farmers Welfare Ministry of Agriculture, Govt of India. **CHLOROPHYLL ORGANICS** hereby notifies that it intends to introduce and sell commercially its new 100 percent Water Soluble Mixture of Fertilizers as per the specifications given below:

**LIST OF THE PRODUCTS**

| S.No | NAME OF THE FERTILIZERS | BRAND NAME |
|---|---|---|
| 1 | N:P:K 6:40:10 | IKON NILGIRI |
| 2 | N:P:K 13:40:13 | IKON GANGA |
| 3 | N:P:K 19:19:19 | IKON EQUAL |
| 4 | N:P:K 0:40:39 | IKON VASANTH |
| 5 | N:P:K 10:15:30:0.03B | IKON KSHETRA |
| 6 | N:P:K 17:30:30:5Mgo | IKON PRAANA |
| 7 | N:P:K 0:52:34 | IKON GUMTI |
| 8 | N:P:K 10:54:10 +1Mg | IKON SHAKA |
| 9 | N:P:K 12:06:22+12CaO | IKON HORTI III |
| 10 | N:P:K 14:35:14 | IKON SATTHA |
| 11 | N:P:K 15:25:10+0.1B+8S | IKON CANE II |
| 12 | N:P:K 28:28:0 | IKON MAYA |
| 13 | N:P:K 07:11:37 +3MgO | IKON SADHAKA |
| 14 | N:P:K 00:40:20+TE | IKON KOSI |
| 15 | N:P:K 12:12:36+TE | IKON GODAVARI |
| 16 | N:P:K 15:05:10+TE | IKON RANGOLI |
| 17 | N:P:K 20:20:20 +0.1Zn | IKON VIKAS |
| 18 | N:P:K 14:00:35 | IKON UNNATI |
| 19 | N:P:K 12:50:12+0.2B | IKON ANKURA |
| 20 | N:P:K 00:37:37 +0.2B | IKON PRATIPHAL |
| 21 | N:P:K 18:46:00+1MgO+1S | IKON ADHAR DAP |

In all the Grades mentioned above (a) Moisture is Maximum 0.5 per cent (by weight); (b) Total Chloride is less than 0.5 per cent (by weight); (c) Matter insoluable in water is less than 0.5 per cent (by weight); (d) Lead is less than 0.003 per cent (by weight); (e) Cadmium is less than 0.0025 per cent (by weight); (f) Arsenic is less than 0.01 per cent (by weight).

**CHLOROPHYLL ORGANICS**

Plot No:5/A/1, Sy No:148, Automotive Park, Kallakal(Vi), Manoharabad(Mdl), Medak(Dist), Telangana-502336. e-Mail: chlorophyll.organics@gmail.com Customer Care: 9100164474 Visit us at: **www.chlorophyllorganics.com**




# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– మాచవరంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర –**

కనిగిరి, మేజర్‌న్యూస్:రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పింఛన్లు పెంచడం, తల్లికి వందనం ద్వారా తల్లులు ఖాతాల్లో నగదు జమ చేయడం, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో మంచినీటి సమస్య పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ తదితరులు ఉన్నారు.




# ఏడాదిలో అద్భుత పాలన

**దొడ్డవరప్పాడులో 'సుపరిపాలన తొలిఅడుగు'లో ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్ పర్యటన**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డవరప్పాడు నిర్వహించిన 'సూపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్ పాల్గొన్నారు. ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనపై ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరావు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, నియోజకవర్గ సలహాదారులు మండవ జయంత్ బాబు, మండల సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, పోతినేని శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి, యూనిట్ ఇంచార్జి పాటిబండ్ల అజయ్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు బైపానేని ఫణింద్ర, ముల్లూరి మురళి, గట్టినేని అయ్యన్న, ముప్పా రవి, దుగ్గినేని నరసింహారావు, చుండూరి రఘురామ్, మండల నాయకులు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం




**చోళవీడు గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా రాచర్ల మండలం, చోళ్ళవీడు గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు మహిళలకు వివరించి కరపత్రాలను పంపిణి చేశారు. ఏడాది పాలన పై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గ్రామంలోని సమస్యలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు అరాచక పాలనతో రాష్ట్రాన్ని దివాళా తీయిస్తే, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి సంక్షేమాన్ని అందించటం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొక్కటికిగా అమలు చేస్తున్నామని, ప్రజలకు మేలు చేయటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇచ్చిన వినతులను స్వీకరించి వాటిని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్లు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, దుత్తా బాల ఈశ్వరయ్య, మాజీ జడ్పీటీసీ బత్తిని వెంకటేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజశేఖర్, బత్తిని రామకృష్ణ, గోతం వెంకట రంగయ్య, దూదేకుల అల్లావలి, గొల్ల రామాంజనేయులు, పిడతల శేఖర్‌రెడ్డి, బత్తిని కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు. హనుమంతునిపాడు మేజర్ న్యూస్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీలోని వెంగపల్లి గ్రామంలో సూపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దళితులు అభివృద్ధి చెందాలంటే మన చంద్రబాబు నాయుడుకే సాధ్యమని ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి పదంగా రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గౌరవం లభిస్తుందని అన్నారు ఈ సందర్భంగా గ్రామాలు అభివృద్ధి చెందాలని మన కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించుకోవడం కోసం ఈ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కుందూరు నారాయణరెడ్డి మండల ఐ టి టి పి కన్వీనర్ కూడలి రోశయ్య గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేకు సింగిల్ విండో డైరెక్టర్ బొప్పరాజు కృతజ్ఞతలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కంకణంపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రజక సామాజిక వర్గానికి చెందిన బొప్పరాజు లక్ష్మీనారాయణకు ఇటీవల కాలంలో వెలిగండ్ల మండల సహకార శాఖ డైరెక్టర్‌గా నియమించారు. సహకార శాఖ డైరెక్టర్ నియామకానికి సహకరించిన కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి మండల టీడీపీ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిలకల కృష్ణారెడ్డి, కంకణంపాడు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు చిలకల కృష్ణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బొప్పరాజు లక్ష్మీనారాయణ, కామిరెడ్డి వెంకటేశ్వర్లు, పోకల పుల్లారెడ్డి, నీటి సంఘం చైర్మన్ మేడం మహేష్ రెడ్డి, చిలకల లక్ష్మిరెడ్డి, టైలర్ నాసర్, కోటికల కొండయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆదేశించారు. స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో శుక్రవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావుతో కలసి ఎమ్మెల్యే నరేంద్రవర్మ నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రాల నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేసి ప్రతిపాదనను పంపించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా జవాబుదారీగా వ్యవహరించాలని వెలుగు సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ సుబ్బారావు, ఏపీఎంలు, సీసీలు, వివోఏ లు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతాం: ఎమ్మెల్యే



చీరాల రూరల్ మేజర్ న్యూస్: టీడీపీ క్యాంపు కార్యాల యంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఎమ్మెల్యే మాల కొండయ్య ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించి నేరుగా వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీ పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని చెప్పారు. చీరాల నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రానున్న రోజుల్లో చీరాల నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా మొత్తం సుమారుగా 220అర్జీలు రాగా అందులో పెన్షన్ 45 అర్జీలు ఇళ్ల స్థలాలు 165 అర్జీలు ఇతర సమస్యలు 10 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, క్లస్టర్ ఇంచార్జ్ మంగపతి, కారంపూడి పద్మిని, తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేషన్ డీలర్లు ఖచ్చితంగా సమయపాలన పాటించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని మండల తహాశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, ఎన్ఫోర్సుమెంట్ డిటి రాఘువేంద్ర భూపతి డీలర్లకు సూచించారు. శుక్రవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో వృద్ధులకు వికలాంగులకు ప్రభుత్వ అదేశాలమేరకు ప్రతినెల 26వతేదీ నుండి నెలాఖరు వరకు ఇంటివద్దకు వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని అదేవిధంగా రేషన్ సరుకుల పంపిణీలో సమయపాలన పాటించి ఖచ్చితంగా ప్రతి లబ్దిదారుడు రేషన్ సరుకులు తీసుకునేలా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామాల్లో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని డీలర్లు అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని రికార్డులు తూనికలు సక్రమంగా ఉంచుకోవాలని తప్పనిసరిగా ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని అధికారులు డీలర్లకు సూచించారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ హుస్సేన్, ఎన్ఫోర్సుమెంట్ డిటి రాఘువేంద్ర భూపతి, డిటి పి.వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రత్యేక అవసరాల ఉపకరణాలు అందజేత

నిజాంపట్నం, మేజర్ న్యూస్: పేద విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఎంఈఓ లు ఆర్. శోభాచంద్, జి. శేషుగోపాలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో ఏజీకే పేటలో (భవిత కేంద్రం) నందు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సమగ్ర శిక్ష బాపట్ల జిల్లా వారి ఆధ్వర్యంలో వివిధ రకాలయినా ఉపకరణాలు బ్యాటరీ మోడల్ ట్రై సైకిల్, వీల్ చైర్స్, హియరింగ్ హెడ్స్, రో లెటర్స్, మొదలగు పరికరాలను ఎంఈఓ లు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తులసీదాస్, డి. హరిబాబు, సహిత విద్యా ఉపాధ్యులు వేల్పుల విజయ్ కుమార్, మూల్పూరు కల్పన, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఎస్సై టి.శ్రీరామ్ అన్నారు. పట్టణంలో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై శుక్రవారం దుకాణ దారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. దుకాణా దారులు ప్లాస్టిక్ కవర్లలో సరుకులు, వస్తువులు వేసి ఇవ్వడం సరికాదని చెప్పారు. ప్లాస్టిక్ వాడకం వల్ల మూగజీవాలు వాటిని తిని జబ్బుల బారినపడి మృత్యువాత పడుతున్నాయని అన్నారు. అలాగే ప్లాస్టిక్ కాల్చడం వల్ల అదుర్గంధాన్ని పీల్చి క్యాన్సర్, శ్వాస సంభందిత వ్యాధులు బారిన పడుతున్నారని తెలిపారు. దుకాణదారులు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణే ప్రధాన లక్ష్యం: ఎస్సై



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాలు పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చందోలు ఎస్సై శివకుమార్ అన్నారు. మండలంలోని చందోలు రెడ్డిపాలెం కూడలిలో ఆటో కార్మికులకు మాదకద్రవ్యాల నివారణ కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని, తల్లితండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారి నడవడికను గుర్తించాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా విద్యార్థులు చిన్నారులు మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. తమ పిల్లలు కాదుగా తమకు ఎందుకులే అనుకునే భావనతో ప్రజలు ఉండవద్దని రానున్న రోజుల్లో తమ పిల్లలు కూడా డ్రగ్స్ కు అలవాటై ఇబ్బంది పడితే ఆ బాధలు తెలుస్తాయన్నారు. ఇప్పటికే అనేకమందిని గుర్తించి ఈగల్ టీం ఆధ్వర్యంలో వారికి కౌన్సిలింగ్ చేసి యువతలో మార్పు తీసుకు వస్తున్నామని, మాదకద్రవ్యాలు ఎక్కడైనా విక్రయిస్తున్న సేవిస్తున్న మాకు 1972 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని కోరారు.

## స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



కర్లపాలెం,మేజర్‌న్యూస్: స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జన సురక్ష క్యాంపెన్ ఎల్ డి ఎం శివకృష్ణ అన్నారు.కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో గత 30 రోజులుగా నిర్వహిస్తున్న మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ స్వయం ఉపాధి సంస్థ డైరెక్టర్ సందీప్ మాట్లాడుతూ నేర్చుకున్న కుట్టుశిక్షణను ఇంతటితో ఆపకుండా తమ తమ గృహాలలో గాని గ్రూపుగా కానీ ఏర్పడి కుట్టుశిక్షణతో ఉపాధి పొందాలన్నారు.అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు,పనిముట్లులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, బొమ్మనబోయిన సాంబయ్య,యూనియన్ బాంక్ మేనేజర్ మానస ,కుట్టుశిక్షణ ఉపాధ్యాయులు గోపి,తునుగుంట్ల సుబ్బారావు, ఇనకోల్లు పోలీసురావు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏలను ప్రకటించాలి



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: శుక్రవారం చిన్నగంజాం మండలంలో ఐక్య ఉపాధ్యాయు ఫెడరేషన్ ఆద్వర్యంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏస్.పాపారావు, నాయకులు పలు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్శనలో బాగంగా ఉపాద్యాయుల సమస్యలు, పాఠశాల సమస్యలను అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండింగ్ డిఎలను ప్రకటించాలని,12వ పిఅర్సి కమిటీని నియమించి ఐఅర్ ప్రకటించాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏస్.పాపారావు మాట్లాడుతూ కొన్ని ఉన్నత పాఠశాల్లో తరగతి గదులు అసంపూర్ణగా వున్నాయని వాటిని పూర్తి చేసేందుకు నిధులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఎమ్.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి షేక్.నాయబ్ రాసూల్, సిహెచ్ వెంకట్, సిహెచ్ కుమార్, జీ.రాజబాబు, మధు, నాగరాజు, మతకని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు ప్రాద్ఁమిక పాఠశా లలో పనిచేయుచున్న పలువురు ఉపా ధ్యాయులు ఇటీవల బదిలీ కాగా బదిలీ అయిన ఉపాధ్యాయులకు శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు షేక్ నాయబ్ రసూల్ అధ్వర్యంలో ఘనస న్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి బదిలీ అయిన జె.యస్. ఆనంద్ బాబు, డి.పున్న మ్మ, యల్.ఆంథోనీ, షేక్ ఖాజారంతుల్లా, యం.రామయ్యలను ఎంఇఓ ప్రసాదరావు, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పాఠ శాల సిబ్బంది, పియంసి ప్రతినిధులు గ్రామ స్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ విధులపట్ల అంకితభావ ంతో పనిచేసినపుడు సమాజంలో మంచి గుర్తిం పు వస్తుందని అదే విధంగా సహచర ఉపాధ్యా యులకు ఆదర్శంగా నిలిచి విద్యాభివృద్ధికి కృషిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయులకు ప్రత్యే క అభినందనలు తెలుపు తున్నట్లు అంతేకా కుండా పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు విద్యా బోధన చేయడంలో బదిలీ అయిన ఉపాధ్యా యుల కృషి మరు వలేనిదని ఈ కార్యక్రమంలో ఎంఇఓ ప్రసాదరావు, మండల సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నాయబ్ రసూల్, పియంసి చైర్మన్ కె.మౌలాలిరెడ్డి, పాఠశాల సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామ సమైక్య సంఘాల ద్వారా ఉత్తమ సేవలు



రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామ సమైక్య సంఘాల ద్వారా మహిళలకు ఉత్తమ సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ సూచించారు. శుక్రవారం రేపల్లె రూరల్ మండలం లో 15 మంది గ్రామ సమైక్య అసిస్టెంట్లు (వి.ఓ. ఏ) నూతనంగా నియమించబడిన సందర్భంగా అనగాని శివప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి మాకు ఉద్యోగ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించి వారి యొక్క అభిమానాన్ని చాటుకుంటూ ఇకపై కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు ఏవైతే ప్రజలకు అందిస్తుందో వాటిని ప్రతి ఇంటింటికి చేరే విధంగా తూచా శక్తి వంచన లేకుండా పనిచేస్తామని మాకు అవకాశం కల్పించినందుకు మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కు,అనగాని శివప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియచేశారు.

## కేజీబీవీ పాఠశాలలో డ్రగ్స్‌పై అవగాహన: ఎస్ఐ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక కేజీబీవీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం శుక్రవారం మండల ఎస్ఐ మాధవరావు ఆధ్వర్యంలో గుడ్‌టచ్ , బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్, డ్రగ్స్, సోషల్ యాంటీ సోషల్ ఎలిమెంట్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు విద్యార్థినిలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని కొన్ని సందర్భాల్లో దాడి జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. స్కూల్ ఎంబడి ఉండే బంకులలో మత్తు పదార్థాలు విక్రయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు కోసం కొత్త ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పోలీసులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని శివాలయం రోడ్లో గల ఏవివి ఉన్నత పాఠశాలలో శ్రీ సత్య సాయి సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. సత్యవతి ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ ఎం హనుమంతరావు, డాక్టర్ మహిజ 30 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు చేశారు. దక్షిణ సిఓడి గూడవల్లి భజన మండలి సభ్యులు అన్నే రవికుమార్ విద్యార్థులకు టూత్ బ్రష్, టూత్ పేస్ట్, మందులు, బిస్కెట్లు ఉచిత పంపిణీకి సహకారం అందించారు. జిల్లా గ్రామ సేవల విభాగం ఇంచార్జ్ టి శ్రీనివాసరావు, కర్లపాలెం సత్యసాయి సేవాసమితి కన్వీనర్ ఎస్వీఆర్వి ప్రసాద్, సేవాదళ్ కన్వీనర్ కామేశ్వరరావు, సభ్యులు ఆర్ సుబ్బారావు, కే లక్ష్మణరావు, సుధారాణి, సూర్య ప్రకాష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# పొగాకు కొనుగోలుకు ఆమోదం తెలిపిన కలెక్టర్



సూర్యా ప్రతినిధి బాపట్ల : జిల్లాస్థాయి పొగాకు కొనుగోలు కమిటీ సమావేశంలో పలు అంశలను ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు చేసిన 2529.650 మెట్రిక్ టన్నులను బ్లాక్ బర్లి పొగాకును జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశంలో ఆమోదించినట్లు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు చేసిన పొగాకును గోడౌన్లలో కొంతవరకు పెట్టడం జరిగిందన్నారు. మిగిలిన పొగాకును వేరొక పెద్ద గోడౌన్లకు తరలించి, ప్రస్తుతం ఉన్న కొనుగోలు కేంద్రాల్లో పొగాకు కొనుగోలు చేయుటకు తీర్మానించడం జరిగిందన్నారు. బ్లాక్ బర్లి పొగాకును తరలించడానికి టెండర్ల కొరకు జిల్లా మేనేజర్ కు ఉత్తర్వులు జారీ చేయడమైనదని ఆయన తెలిపారు. పొగాకు రైతులకు గ్రేడింగ్ మీద అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి జిల్లా కలెక్టర్ సూచనలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న ప్రాథమిక పరపతి సంఘాల అకౌంటబిలిటీ గురించి డిసిఒ ను పర్యవేక్షణ కొరకు ఆదేశించడమైనదని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన పొగాకును నిలువ చేసేందుకు కొత్త గోడౌన్లను అన్వేషించుటకు జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారులకు, జిల్లా మేనేజర్ కు బాధ్యతలు అప్పగించడమైనదని ఆయన తెలిపారు . పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించడమైనదని ఆయన తెలిపారు. రైతుల యొక్క పొగాకు నాణ్యత, ప్రమాణాల బాధ్యత బయ్యర్లకు, ప్రాజెక్టు మేనేజర్ కు అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫ్రెండ్ డి ఎం కరుణశ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ కృష్ణ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, వీక్షణ సమావేశం ద్వారా ఎ. పి ప్రాజెక్టు మేనేజర్ రాజు, ఏపీ ఎం ఎఫ్ లు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం: జిటిఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీలోని వెంగపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దళితులు అభివృద్ధి చెందాలంటే మన చంద్రబాబు నాయుడుకే సాధ్యమని ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి పదంగా రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గౌరవం లభిస్తుందని అన్నారు ఈ సందర్భంగా గ్రామాలు అభివృద్ధి చెందాలని మన కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించుకోవడం కోసం ఈ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కుందూరు నారాయణరెడ్డి, మండల ఐటిటి పి కన్వీనర్ కూడలి రోశయ్య, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు తోడ్పాటు అందించాలి: ఎన్ఆర్ఐ



దర్శి, మేజర్‌న్యూస్: అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌కు మనందరం తొడ్పాటు అందించాలని ఎన్ఆర్ఐ కందిమళ్ల కోటేశ్వర రావు కోరారు. చంద్రన్న పచ్చదనం కార్యక్రమం లో భాగంగా, మొక్కలు పంపిణీ కార్యక్రమం, ముండ్ల మూరు మండలం,సింగన పాలెం లో ఎన్. ఆర్. ఐ కందిమల్ల కోటేశ్వర రావు ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వర రావు మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ కు మనమందరం తోడ్పాటు అందించాలి అని కోటేశ్వర రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ పచ్చదనం లో నిండి పోవాలని అన్నారు. చెట్ల వలన కలిగే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. కార్బన్ డయాక్సైడ్ తగ్గించి ఆక్సిజన్ పెంచడం చెట్లు వలనే సాధ్యం అని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో నారా చంద్రబాబు నాయుడు కృషి అభినందనీయం అని ఆయన తోడ్పాటు గా మనమందరం కూడా మొక్కలు నాటి రక్షించాలి అని అన్నారు. కార్యక్రమంలో పరిటాల సురేష్,కోయి శివ,బత్తిన ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

## ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని వెదుళ్ళపల్లి సమీపంలో జి.బి.సి రోడ్డు ప్రక్కన వంతెన దగ్గర గల ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు ప్రిన్సిపాల్ డి.ఎస్ రజియా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలబాలికలకు ప్రత్యేకమైన హాస్టల్ ఉందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారు పాఠశాలలో ప్రవేశానికి అర్హులన్నారు. 1వ తరగతిలో చేరేందుకు 6 సంవత్సరాల నుంచి 8 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలన్నారు. బదిలి సర్టిఫికేట్పై అన్ని తరగతులకు ప్రవేశం ఉందన్నారు. అయితే వినికిడి లోపం ఉన్నట్లు సదరం సర్టిఫికేట్, పాఠశాల బదిలీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్బుక్ మొదటి పేజీ జిరాక్స్ కాపీతో తమ పాఠశాలలో సంప్రదించాలన్నారు. ఉచిత విద్య, హాస్టల్, భోజనంతో పాటు ప్రభుత్వం కల్పించే అన్ని రకాల సదుపాయాలు ఉచితంగా కల్పిస్తున్నారు, సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, అత్యాధునిక సంకేతిక పరిజ్ఞానంతో చదువు నేర్పుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదిస్తున్నారు. ఆసక్తిగల మధిర (మూగ, చెవిటి) విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.పూర్తి వివరాలకు 9000013633, 9948372899, 9246143198 ఫోన్ నెంబర్లకు సంప్రదించమని కోరారు.

## పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



బాపట్ల, మేజర్‌న్యూస్: పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోటి విద్యార్థుల ముందు దూషించిందని ఆత్మహత్యకు పాల్పడి రెండు కాళ్లు కోల్పోయిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న చింత కీర్తన రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. రెండు కాళ్లు కోల్పోయింది స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా క్షతగాత్రురాలును బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఏరియా వైద్యశాలలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ భరత్ ప్రధమ చికిత్స అందించి గుంటూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. కీర్తన తల్లి కుసుమ తెలిపిన వివరాల మేరకు గత రెండు రోజుల నుండి స్కూలుకు వెళ్లకపోవడంతో ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించగా ప్రధానోపాధ్యాయురాలు తోటి విద్యార్థుల ముందు నేను తప్పు చేశాను నువ్వు సరిగ్గా మార్కులు సాధించకపోయినా పదో తరగతికి సిఫార్సు చేశానని ఈ విధంగా వ్యవహరిస్తే పది పాస్ అవ్వవు అని మందలించారని నేను ఆ స్కూలుకు వెళ్ళను అంటూ చెప్పిందని తల్లి పేర్కొన్నారు. నాన్న వచ్చి ప్రిన్సిపాల్ తో మాట్లాడతాడు రేపు నుంచి స్కూలుకు వెళ్ళని తల్లి నచ్చజెప్పక సరే అని చేతిలో ఉన్న చరవాణి తల్లి చేతిలో పెట్టి వాష్ రూమ్ కి వెళ్లి వస్తానని చెప్పి స్థానిక కలెక్టరేట్ వద్ద గుంటూరు ఫ్లైఓవర్ కింద పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై రైల్వే పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## దశాబ్దాల భూ సమస్యను 20 రోజుల్లో పరిష్కరించిన కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యను జిల్లా కలెక్టర్ పరిష్కరించారు. నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామంలోని రైతులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. సాగులో ఉన్న ఆ భూమి యజమానులకు పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ముత్తుపల్లి గ్రామంలోని 87 మంది రైతులకు చెందిన 102 ఎకరాల భూమికి రైతు వారి పట్టా భూమి కింద పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. ఆ భూమికి పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కల్పి స్తామని హామీ ఇచ్చారు. గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు ఆ భూమిని పోరంబోకు భూమిగా దస్త్రాలలో నమోదు చేశారన్నారు. తప్పుగా నమోదు చేయడం ద్వారా ఆరు దశాబ్దాలుగా సదరు రైతులు ఇబ్బందులు పడుతున్నామని 20 రోజుల క్రితం కలెక్టర్ కు విన్నవించారు. మా భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని, సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు. స్పందించిన కలెక్టర్ విచారణ జరిపించారు. తదుపరి రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రెవిన్యూ దస్త్రాలలో తప్పుగా నమోదు చేయడం ద్వారానే ఆ గ్రామ రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామన్నారు. అప్పట్లో ఉన్న రెవెన్యూ అధికారులు వాటిని సరి చేయక పోవడంతోనే 1987లో పోరంబోకు భూములుగా దస్త్రాలలో నమోదయ్యిందన్నారు. ఆ భూములు 87 మంది రైతులవేనని తేలిందన్నారు. ప్రభుత్వంతో చర్చించిన అనం తరం ఆ భూమికి సాగు పట్టా భూమిగా గుర్తించామ న్నారు. సంబంధిత రెవెన్యూ దస్త్రాలలో నమోదు చేస్తా మని, 87 మందికి పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కల్పిస్తామని చెప్పారు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తా మని వారికి హామీ ఇచ్చారు. రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, నిజాంపట్నం తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ముత్తుపల్లి గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన సందర్భంగా గురువారం పాఠశాలలో వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గురువు అనేది వెలకట్టలేని విలువ అని వారిని సన్మానించటం ఒక్కోసారి కన్నతండ్రిని గౌరవించినంత గౌరవం ఇవ్వటమే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థుల భవితకై చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పువ్వాడి జయమ్మ, టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు,పువ్వాడి రామారావు, పూనాటి వెంకటేశ్వర్లు, గొడుగులూరి కిరణ్, ధనింకుల వెంకట రామయ్య, చంద్రశేఖర్, పుల్లయ్య, మాల్యాద్రి, ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కోసం ఒంగోలు చుట్టూ ప్రదక్షణలు




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత విద్యార్థులు డ్రాప్ ఔట్స్ కాకుండా ఉండేందుకు హైస్కూల్లోనే ఇంటర్మీడియట్ నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. అయితే ఉపాధ్యాయులు ఇవ్వకపోవడంతో విద్యార్థులు రోడ్ల వెంట పడవలసి వచ్చిందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ నిర్వహించాలని ప్రభుత్వం అడుగులు వేసింది. ఆ సంవత్సరంలో సబ్జెక్ట్ ఉపాధ్యాయులను డిప్టేషన్ ప్రాతిపదికన నియమించింది. 2025-26 విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల నియమించకపోవడంతో విద్యార్థులు దిక్కుతోచక, నెలరోజులపాటు ఎదురుచూసి కార్యాలయాల వెంట తిరగవలసి వస్తుంది. హై స్కూల్ ప్లస్ విద్యార్థులు తొలుత జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. డీఈవో ఏ కిరణ్ కుమార్ హై స్కూల్ హెచ్ఎం ను విద్యార్థులు ఒంగోలులో వచ్చి కలవడం పట్ల అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# పొగాకు రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ధర్నా



పంగులూరు, మేజర్‌న్యూస్: పొగాకు కొనుగోలు కేంద్రంలో కొనుగోలు సాంద్రతను పెంచాలని, రోజుకు వెయ్యి క్వింటాళ్లు పొగాకు కొనాలని, సుమారు 50 మంది రైతుల దగ్గర కొనుగోలు జరగాలని, పొగాకు అమ్మిన రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని కోరుతూ పంగులూరు తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు మాట్లాడుతూ, పొగాకు రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని, రైతుల సమస్య పరిష్కారం కావాలంటే ప్రభుత్వం పొగాకును వేగంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పంగులూరు మండలంలో సుమారు 5 వేల ఎకరాల్లో నల్లబర్లి పొగాకు సాగు చేశారని, లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు, పొగాకు అమ్ముడు పోక, మండలంలో ఉన్న పొగాకు చెడిపోతుందని ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రం ప్రారంభించిన రోజున 300 క్వింటాళ్లు ప్రతిరోజు కొంటామని అధికారులు చెప్పారని, అయితే ఆచరణలో అది జరగటం లేదని అన్నారు. సరాసరిన రోజుకు 350 క్వింటాల్ కూడా కొనుగోలు జరగటం లేదని రామారావు చెప్పారు. ఇప్పటికీ కొనుగోలు కేంద్రం ప్రారంభించి 14 రోజులు అయితే కేవలం 1884 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారని, మండలంలోని రైతుల దగ్గర ఉన్న 50 వేల క్వింటాళ్ల పొగాకు ఇదే విధంగా కొనుగోళ్లు కొనసాగితే, 14నెలలు పడుతుందని అన్నారు. కొనుగోలు సాంద్రతను పెంచి వేగంగా కొనుగోలు చేయకపోతే రైతులు భారీగా నష్టపోవాల్సి వస్తుందని రామారావు అన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సింగారావు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ తో సెల్ఫోన్లో మాట్లాడారు. గోడౌన్ సౌకర్యం సక్రమంగా లేకపోవడం వలన ఎక్కువగా కొనలేకపోయామని, రెండు మూడు రోజుల్లో కొరిశపాడు మండలం తమ్మవరం దగ్గర కు కొనుగోలు కేంద్రాన్ని మారుస్తున్నామని అక్కడ గోడౌన్ సౌకర్యం కూడా ఉందని ఆమె చెప్పారు. రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామని ఆమె అన్నారు. అనంతరం వినతి పత్రాన్ని రైతులు తాసిల్దార్ సింగారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు రాయిని వినోద్ బాబు, గుడిపాటి మల్లారెడ్డి, నాయపాము ప్రభాకర్, సురేష్, ప్రభాకర్, అద్దంకి శ్రీనివాసరావు, సింగయ్య ,కృపారావు ,బాబు, కోటయ్య ,అంకయ్య, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మోసాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి: కరణం వెంకటేష్




చీరాల రూరల్ మేజర్‌న్యూస్: ఏడాది పాలనలో ప్రభుత్వం నమ్మించి మోసం చేసిన విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చీరాల వైయస్సార్సీపీ నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. శుక్రవారం చీరాల మండలం ఈపురుపాలెం పంచాయతీలోని నేతాజీ యూనియన్ కళ్యాణ మండపంలో చీరాల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య విస్తృతస్థాయి సమావేశం జరిగింది, ఈ సమావేశానికి హాజరైన కరణం వెంకటేష్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హామీలన్నీ పక్కనపెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ముఖ్యంగా ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులు పాలు చేస్తుందన్నారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో, గ్రామ గ్రామాన బలపడి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. అనంతరం చీరాల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఏర్పడిన మండల కమిటీ పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, చీరాల, వేటపాలెం, టౌన్ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు గ్రామాల్లోనే నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు పెంపకందారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### జి.ఎం.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.పెద్దబ్బాయి

చీమకుర్తి, మేజరన్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా గొర్రెల పెంపకం దారులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని గొర్రెలు,మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి అన్నారు. జిఎంపిఎస్ మండల కమిటీ శుక్రవారం పిఎల్ఆర్.కృష్ణయ్య భవన్ లో జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న పెద్దబ్బాయి మాట్లాడుతూ నేను అధికారంలోకి వస్తే తెలంగాణ తరహా రుణాలు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు అమలుకాలేదు అన్నారు. జి.ఎం.పి.ఎస్ నాయకుడు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వ కాలంలో ఎన్సీడీసీ ద్వారా 88 కోట్ల రూపాయలు వృత్తి అభివృద్ధికి వచ్చాయి. ఆ నిధులు వేరే అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్నది. వృత్తి అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు వృత్తి అభివృద్ధికి ఖర్చు చేయకుండా దారి మళ్ళించడం దుర్మార్గం అన్నారు. కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇస్తామని చెప్పినా అమలు కాలేదన్నారు.మండలంలో బోరుతొట్టి ఉన్న గ్రామాలలో సోలార్ మోటార్ బిగించి గొర్రెలు పశువులకు తాగునీటి అవసరాలు తీర్చాలని బూసరపల్లి, రామచంద్రపురం తదితర గ్రామాలలో నట్టల నివారణ మందులు పంపిణి చేయాలనీ జి.ఎం.పి.ఎస్ మండల కమిటి అధికారులను డిమాండ్ చేస్తున్నది. జి.ఎం.పి.ఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు రెడ్డిబోయిన సురేష్, మూరబోయిన శ్రీను,సిరిమళ్ల శ్రీను,మూరబోయిన వెంకట్రావు, మేడిబోయిన శ్రీను, ముంగమూరు ఆంజనేయులు,రావులపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## డెంగ్యూపై అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని డిజిపేట,అంబవరం ఉన్నత పాఠశాలలో డెంగ్యూ నివారణ జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మలేరియా అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో రహదారుల వెంబడి మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు అధికంగా ఉంటాయని దోమకాటు వలన డెంగ్యూ,మలేరియా తదితర వ్యాధులు వస్తాయని మురుగునీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని అదేవిధంగా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే రక్తపరీక్ష చేయించుకుని తగుజాగ్రత్తలు తీసుకోవాలని డెంగ్యూ నివారణపై ప్రజలకు విద్యార్థులు అవగాహన కల్పించాలని డెంగ్యూ నివారణకు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మెడికల్ అధికారులు రామాంజనేయులు, ప్రసాద్ రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## 20న ఉపాస్ హాస్పిటల్స్ ఉచిత మెగా వైద్యశిబిరం

పంగులూరు, మేజర్‌న్యూస్: జె.పంగులూరు మండల విశ్వ బ్రహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ఉపాస్ హాస్పిటల్స్ ,ఒంగోలు వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించ బడుతుందని మండల అధ్యక్షులు చేబ్రోలు రవిచంద్ర తెలిపారు.ఈ నెల 20వ తేదీ ఆదివారం పంగులూరు గ్రామములోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని జె.పంగులూరు మండల ప్రజలు వినియోగించు కోవాలని వైద్యశిబిర సమన్వయకర్త తాళ్ళూరి రామాంజనేయులు తెలిపారు . వివరాలకు 9492120399 అను నెంబర్ సంపాదించాలని అన్నారు.

## సొసైటీ ఛైర్మన్ వెంకటరెడ్డికి మైనారిటీల అభినందనలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల మండల పిఏసియస్ అధ్యక్షుడుగా నియమితులైన చెరుకుపల్లె వెంకటరెడ్డిని మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు అభిమానులు ఘనంగా సన్మానించారు. పీర్లపండుగ సందర్భంగా స్థానిక మసీదువద్ద గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు చెరుకుపల్లె తిరుపతిరెడ్డిని అదేవిధంగా సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్నతనంలో రాజకీయంగా అంచెలంచెలుగా అభివృద్ధి చెంది నియోజకవర్గస్థాయిలో గుర్తింపు పొంది మండల సొసైటీ అధ్యక్షుడుగా నియమితులవడం అభినందనీయమని అన్నారు.ఈసందర్భంగా మండలంలో ప్రతిఒక్కరికి అందుబాటులో ఉండి ప్రజాసేవ, సమాజసేవల్లో తనవంతు సహకారం అందిస్తానని అదేవిధంగా సొసైటీ అభివృద్ధికి కృషిచేస్తానని అభిమానించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలువుతున్నట్లు అన్నారు.చెరుకుపల్లె వెంకటరెడ్డి కుటుంబసభ్యులు, ముస్లిం మైనారిటీ నాయకులు అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డివిఎంపి కమిటీ సభ్యునిగా వీరభద్రాచారి నియామకం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వనం మనం కమిటీ సభ్యుడుగా వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ జి.వీరభద్రాచారి నియమి తులు అయ్యారు. ఈ మేరకు జిల్లా అటవీ అధికారి కె.రాజశేఖరరావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అధ్య క్షతన, జిల్లా అన్ని శాఖల అధికారులు సభ్య లుగా ఉండే ఈ కమిటీలో పర్యావరణ పరిరక్షణ సంస్థ కోటాలో వీరభద్రాచారి నియామకం జరిగింది. ఈ సందర్భంగా వీరభద్రాచారి మాట్లాడుతూ నా పై విశ్వాసం ఉంచి జిల్లా వనం మనం కమిటీ సభ్యుడుగా నియమించిన కలెక్టర్‌కి, అటవీ అధికారికి ఈ నియామకానికి సహకరించి, సిఫారసు చేసిన ఎంపి మాగుంట శ్రీనివా సులురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో జిల్లా మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, జిల్లాలోని ఎమ్మెల్యేల సహకారంతో వనం మనం కార్యక్రమం విజయవంతంనకు కృషి చేసి గ్రీన్ ఒంగోలు, గ్రీన్ ప్రకాశం ఆవిష్కరణకు కృషి చేస్తానని వీరభద్రాచారి అన్నారు.

## మూడోరోజు చీమకుర్తిలో కొసాగుతున్న సమ్మె

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుద్ధ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు సమస్యల వెంటనే పరిష్కారం చేయాలని మూడో రోజు సమ్మె కొనసాగుతోంది మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియూ జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు మాట్లాడుతూ గత సమ్మె కాలపు ఒప్పందాలను జీవోలను వెంటనే విడుదల చేయాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, జీవో 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులు, కోవిడ్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, గ్రాడ్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, దహన సంస్కారాలకు 20000/-రూ ఇవ్వాలని, 62 ఏళ్ల వయసు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పాడిబండ్ల పద్మ, అధ్యక్షులు పాలేటి ఏడుకొండలు, ఈ.నాగయ్య, బి.ఏడుకొండలు, జె.పిచ్చయ్య, టి.నరసయ్య, విజయమ్మ కార్మికుల పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్సీపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి పుట్టినరోజు వేడుకలు



పెద్ద దోర్నాల మేజర్‌న్యూస్: పెద్దదోర్నాలలోని వైసీపీ మండల కన్వీనర్. గంటా. వెంకటరమణారెడ్డి. పుట్టినరోజు సందర్భంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం పూలమాలతో శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ గుమ్మ పద్మజ భర్త గుమ్మ యల్లేష్, వైఎస్ఆర్సిపి నాయకులు గుండారెడ్డి రమణారెడ్డి.అల్లు. భూపాల్ రెడ్డి. లాలు నాయక్. తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. గుమ్మ యల్లేసు. మాట్లాడుతూ.మనసున్న మనిషి, మనందరి అభిమాన నాయకుడు.గం టా వెంకటరమణారెడ్డి. అన్న చిరకాలం వర్ధిల్లాలని ఆంక్షాకించారు. మానవత్వం ఉన్న ఆయన సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వరాలతో చిరకాలం వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



కనిగిరి, మేజర్‌న్యూస్:గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రకృతి వ్యవసాయంలో చేపట్టే వివిధ పద్ధతులు,సూత్రాలు గురించి పునుగోడు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఏటీఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్, 365 రోజులు గ్రీన్ కవర్ గురించి అవగాహన కల్పించారు .తర్వాత ఘనజీవామృతం, దశపర్ణి కషాయం, గ్రోత్ ప్రమోటర్స్ మొదలుపదార్ధాలను తయారుచేసి చూపించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పి.నారాయణ తన అనుభవాలను గ్రామ వ్యవసాయ సహాయకులకు వివరించారు .పిఎండిఎస్ అనగా పంట వేసే ముందు 30రకాల విత్తనాలను పొలంలో చల్లి పెరిగిన తర్వాత కలియ దున్నాలని తెలియజేశారు.ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కర్బన ఉద్గారాలను తగ్గించే భూతాపాన్ని తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కనిగిరి డివిజన్ స్థాయి అధికారి విజయ రాణి, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ నాయకులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ అమ్మవారికి అషాఢ సారె సమర్పణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని మున్నంవారిపాలెం నందు వేంచేసిన శ్రీ పోలేరమ్మ అమ్మవారికి గురువారం రాత్రి అంకమ్మ తల్లి అలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహిళలు, భక్తులు ఆషాఢ సారె సమర్పించారు. వందల సంఖ్యలో మహిళలు సంప్రదాయంగా మేళతాళాలతో గ్రామంలో శోభాయాత్రగా బయలుదేరి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర,గాజులు, పండ్లు, స్వీట్లుతో సారె సమర్పించారు. దేశం సస్యశ్యామలంగా ఉండాలని గ్రామం పాడిపంటలతో అభివృద్ధి చేందలని పూజలు నిర్వహించారు. సారె సమర్పణ సందర్భంగా అలయన్న,అమ్మవారిని ప్రత్యేకపూలతో, విద్యుత్ అలంకరణతో ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో అంకమ్మ తల్లి అలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యవకులు పాల్గొన్నారు.

## వైసిపి మైనారిటీ విభాగం రాష్ట్రకార్యదర్శిగా దూదేకుల పెద్ద మస్తాన్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్‌ను పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. ఈసందర్భంగా మాజీ శాసన సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబుని, మాజీ శాసన సభ్యులు, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డిని, సీనియర్ రాజకీయ నాయకులు, మార్కాపురం మాజీశాసనసభ్యులు కేపి కొండారెడ్డి ని కలసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డికి, జిల్లా పార్టీఅధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, పార్లమెంట్ పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, జిల్లా పార్టీ ఇన్చార్జి కారుమూరి నాగేశ్వర రావుకి పెద్ద మస్తాన్ ధన్యవాదాలు తెలిపారు.



## పేదరిక కుటుంబాలను దాతలు దత్తత తీసుకోవాలి: ఎంపిడివో


జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మనకు గ్రామాలలో పేదరిక కుటుంబాలను నిర్మూలన కోసం ఆ గ్రామాల్లో ఉన్న దాతలు ఎన్నారైలు ఆ కుటుంబాలను దత్తతు తీసుకుంటే పేదరిక నిర్మూలనం సాధ్యం అని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందిలతో పి ఫోర్ ప్రభుత్వం ప్రైవేటు ప్రజల భాగస్వామ్యంతో పేదరికం నిర్మూలించడంపై అవగాహన కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పేదరికం ఉండటం వల్ల వారి జీవితాలు ఎదగలేని పరిస్థితుల్లో ఉండటంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆయా గ్రామాలలో పేదరికం ఉన్న కుటుంబాలను ఎన్నారైలు దాతలు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాలను దత్తతు తీసుకొని వారి జీవితాలకు వెలుగు బాటలో నడిపించేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. కావున మీ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది మీ పరిధిలో ఎన్నారైలు ఎంతమంది ఉన్నారు దాతలు ఎవరైనా ఉంటే వివరాలు సేకరించి తెలియపరచాలన్నారు. పేదరిక కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలని బాధ్యత దాతలు సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జి.కామేశ్వరరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారి పుట్టినరోజున నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్:సిద్ది రవీంద్రా రెడ్డి, శ్రావణి దంపతుల కుమార్తె చిన్నారి దార్శిక పుట్టిన రోజు సంధర్భంగా పట్టణంలోని కాశిరెడ్డి గిరిజన కాలనిలోని ప్రాధమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం లోని పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు,పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు .అనంతరం చిన్నారికి కేకుకట్ చేసి స్వీట్లు పంపిణీ తోపాటు విద్యార్థులకు సమూహ భోజనం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ చిన్నారి పుట్టినరోజు ఉత్సవాన్ని సేవా దృక్పథంతో జరుపుకోవడం పేద విద్యార్థులకు విద్యభివృద్ధికి విద్యా సామాగ్రి పంపిణీ చేయడం హర్షించాల్సిన విషయమని అన్నారు.పుస్తకాల పంపిణీ అనేది పేద విద్యార్థుల కోసం చదువు పట్ల ఆశ నింపే ప్రయత్నం అని కనిగిరి మండల విద్యాధికారులు సుబ్బారావు, నారాయణరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. వి నర్సా రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జయశ్రీ, ఖాసీం సాహెబ్, సంపూర్ణ లక్ష్మి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, చిన్నారి తాతయ్య ఆర్ టి సి డ్రైవర్ సుబ్బారెడ్డి దంపతులు, మేనమామ పల్లకి అయ్యప్ప రెడ్డి దంపతులు,కరకల మహీంద్రా రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అన్నాను మర్యాదపూర్వకంగా కలసిన నాయకులు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నావెంకట రాంబాబును శుక్రవారం మండల వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో వెలిగండ్ల సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ మండల అధ్యక్షుడు మంగాపురం సర్పంచ్ బేతా ప్రకాశ్ రెడ్డి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు తంగిరాల బ్రహ్మారెడ్డి,ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు పార్లపల్లి నబి , బీసీ సెల్ అధ్యక్షుడు పావులూరి వెంకటేశ్వర్లు, ఆర్ టి ఐ విభాగం మండల అధ్యక్షుడు తూగట్ల నాగార్జున రెడ్డి తదితరులు ఉన్నారు.



## సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: వర్షాలు కురుస్తున్నందున దోమలు బెడద పెరుగుతుందని, జ్వరాలు, మలేరియా, డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అప్రమత్తంగా వుండాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ డా.ప్రవీణ్ అన్నారు. మండలంలోని కడవకుదురు గ్రామంలో శుక్రవారం జరుగుతున్న 104 శిబిరాన్ని డాక్టర్ ప్రవీణ్ అకస్మిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 సేవలను అందరు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.కీర్తి సరోజ్, 104 డిజేఎమ్ నాగేశ్వరావు, 104 డిఇఓ పొదిలి రాఘవ, ఎమ్ఎల్హెచ్ రమ్య, ఏఎన్ఎమ్ ఏమ్.శారదా, అంగన్వాడీ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురైన యువకుడి మృతి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం మొగళ్ళూరు గ్రామానికి చెందిన పోకూరి శివ(25) విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. వివరాల్లోకెళితే మొగుళ్ళూరు గ్రామానికి చెందిన పోకూరి శివ బేల్దారి పనికోసం చెన్నై వెళ్ళాడు. రోజు వారి పనిలో భాగంగా గురువారం బేల్దారి పని చేస్తూ సాయంత్రం 5గంటల సమయంలో క్రింది అంతస్తు రండి రెండవ అంతస్తుకు ఐరన్ రాడ్ తీసుకొని వెళుతుండగా ఈ ఐరన్ రాడ్డు ఇంటి ఎదురుగా ఉన్న మెయిన్ లైన్‌కు తగిలి ఒక్కసారి విద్యుత్ షాక్ గురయ్యాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి చెన్నై పోలీసులు పోస్టుమార్టం చేసి స్వగ్రామమైన ఆంధ్రప్రదేశ్లోని మొగళ్ళూరు గ్రామానికి మృతదేహాన్ని శుక్రవారం బంధువులు తీసుకొని వచ్చారు. చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో తల్లి నారాయణమ్మ పిల్లల్ని పోషించిది. చేతికి అంది వచ్చిన కుమారుడు చని పోవడంతో తల్లి రోధనను చూసి బంధువులు కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## తూమాడు పంచాయతీ కార్యదర్శిగా జబీనా, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా షరీఫ్ బాధ్యతలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఇటీవల ఐదు సంవత్సరాల నిండిన సచివాలయ సిబ్బందికి బదిలీ ప్రక్రియ ప్రారంభం కావడంతో వారిని బదిలీలు చేయడం జరిగిందని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. అందులో భాగంగా శుక్రవారం తూమాడు గ్రామపంచాయతీ కార్యదర్శిగా షేక్ జబీనా ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా షేక్ షరీఫ్, వెటర్నరీ అసిస్టెంట్‌గా వెంకట్రావు సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం పంచాయతీ సంబంధించి రిజిస్టర్లు రికార్డులను బాధ్యత స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి జబిన స్వాధీనం చేశారు. వీరితోపాటు గ్రామ టిడిపి నాయకులు టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో 'పూనాటి'కి సత్కారం

చీమకుర్తి,మేజర్‌న్యూస్: చీమకుర్తి విశాల సహకార సంఘం నూతనంగా ఎన్నిక కాబడిన ప్రసిడెంట్ పూనాటి వెంకట్రావును రాష్ట్ర పెన్షనర్ల సంఘం చీమకుర్తి మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మర్రి లక్ష్మీ నారాయణ, కార్యదర్శి బండ్ల డేవిడ్, సంఘ నాయకులు ఆజాద్, ఉప్పుతోళ్ల నారాయణ, గోపి, వెంకట్రావు, సోమయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

